Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు, జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

కడప KADAPA
సంపుటి : 02 | సంచిక : 278 | ఆదివారం | ఆగస్టు 23, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 02 | Issue No : 278 | Sunday | 23 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## గ్రూప్-1లో అక్రమాలతో ఏపీపీఎస్సీపై

# నమ్మకాన్ని దెబ్బతీశారు



### పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర

- పరిశ్రమలు, ఫార్మా కేంద్రాలు, పెట్టుబడులతో నాలెడ్జ్ ఎకానమీ
- డేటా సెంటర్లపై కొందరు తప్పుడు ప్రచారం
- ప్రారంభంకాకుండానే నీళ్లు ఇంకిపోతున్నాయని అపోహలు సృష్టి
- ప్రతిగ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి
- మన ఊరు-మన బాధ్యతతో స్వచ్ఛాంధ్ర సాధిద్దాం
- గత పాలకుల తప్పిదాలను సరిదిద్దేందుకే మూడేళ్ల సమయం
- అలమండ కోడూరు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,మాడుగుల : ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని... అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్-1 జిల్లాగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి ఇక బెల్లానికి మాత్రమే ప్రసిద్ధి చెందిన ప్రాంతం కాదని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలకు కేంద్రంగా మారుతోందని చెప్పారు.అనకాపల్లిని అన్ని కంపెనీలకు కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

2 లో

అలమండ కోడూరులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ అలమండ కోడూరుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించిన గ్రీన్ అంబాసిడర్లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనకాపల్లి జిల్లా ఎన్డీఏకు కంచుకోటగా నిలిచిందని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో అనకాపల్లికి పెట్టుబడులు రాకపోవడంతో జిల్లా వెనుకబడిపోతుందని చాలామంది ఆందోళన చెందారని, ఇప్పుడు విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

## తెలంగాణలో విద్యా,పరిశోధనలకు

# కేంబ్రిడ్జ్ సహకారం


- యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యా వేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు.

2 పేజీలో..

హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి.



## 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

- ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం


వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది.ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు.

- మిగతా 2లో..

# దశాబ్దాల కలల సాకారం..

- ఆగస్టు 31న వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల
- మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం అందించిన సీఎం చంద్రబాబు
- నిర్వాసితులకు చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి
- 48 రోజుల్లో రూ.768 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.




క్యాంపు కార్యాలయంలో వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సీఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పరిహారాన్ని సీఎం చేతుల మీదుగా అందించారు. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది. నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో

వివరాలు 2లో..

# నైరుతి పవనాల్లో తీవ్ర అసమానతలు..

- ఏపీలో 40 శాతం వర్షపాతం లోటు
- దేశంలో 13 శాతం లోటు వర్షపాతం
- ఒడిశాలో సాధారణం కంటే 25 శాతం అధిక వర్షాలు
- వివిధ రాష్ట్రాల మధ్య వర్షపాతంలో తీవ్ర అసమానతలు
- వర్షాధార వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న లోటు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా కొనసాగుతున్నాయి. ఆగస్టు 21 నాటికి దేశంలో వర్షపాతం 13 శాతం లోటుతో నమోదైంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దీర్ఘకాలిక సగటు 619 మిల్లీమీ టర్లకు గాను కేవలం 537.6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. అయితే, ఈ జాతీయ సగటుకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది.



వివరాలు 2లో..

# సంస్కరణలు పూర్తయ్యాయి..



- ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం: మంత్రి నారా లోకేశ్
- విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
- హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ
- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని వెల్లడి

2 పేజీలో..

# నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు

## 31న సీఎం చేతుల మీదుగా వెలిగొండ ప్రారంభోత్సవం

- నిర్వాసితులకు నేడు మరో 250 కోట్లు పరిహారం పంపిణీ.
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి, ఉండవల్లి : వెనుకబడిన, ఫ్లోరైడ్ భాదిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ ప్రాజెక్టు ఫేజ్- 1 ప్రారంభం ద్వారా 10.7 టిఎంసిల కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్ కు ప్రవహింప జేయబోతున్నామని ఆయన వివరించారు. వెలిగొండ నిర్వాసితులకు సంబంధించి మూడవ విడతగా శనివారం ఉదయం 250 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద రామానాయుడు మీడియాతో మాట్లాడారు.

2 పేజీలో..



## ఇంటింటా నెట్‌జీరో...

# ఆదర్శ గ్రామాలే లక్ష్యం

- ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం
- అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,మాడుగుల: పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చి... గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నెట్‌జీరో గ్రామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటి స్థాయి నుంచి కాలనీ, గ్రామ స్థాయి వరకు పర్యావరణహిత విధానాలను అమలు చేస్తూ.. క్రమంగా గ్రామాలను నెట్‌జీరో కమ్యూనిటీలుగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలవరం కోడూరులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నెట్‌జీరో కార్యక్రమాలను పరిశీలించారు. నెట్‌జీరో గ్రామంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధిస్తున్న లక్ష్యాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రికి వివరించారు.

2 పేజీలో..

# గ్రూప్-1లో అక్రమాలతో ఏపీపీఎస్సీపై నమ్మకాన్ని దెబ్బతీశారు

మొదటి పేజీ తరువాయి

ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ సిటీ నిర్మాణం జరుగుతోందని, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు మణిహారంగా ఏఎస్ఆర్ విమానాశ్రయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని సీఎం చెప్పారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు రెక్కలు తొడుగుతుందని అన్నారు. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు సైతం మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. దేశంలో తొలిసారిగా క్వాంటం కంప్యూటింగ్‌ను రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణమని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తామని చెప్పారు. ఈ ప్రాంత యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి సమన్వయంతో అనకాపల్లిని భవిష్యత్తులో రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**డేటా సెంటర్లకు పోలవరం నీళ్లు :** డేటా సెంటర్లపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం విమర్శించారు. డేటా సెంటర్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాకముందే నీళ్లు ఇంకిపోతాయని ప్రచారం చేయడం సరికాదన్నారు. ఒక డేటా సెంటర్ ప్రారంభిస్తే ఐదు డేటా సెంటర్ల స్థాయికి ప్రాజెక్టులు వచ్చాయని, ఐదు గిగావాట్ల సామర్థ్యం ఇక్కడికి వస్తే లక్షలాది మంది ఏఐ ప్రొఫెషనల్స్ తయారయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరమవుతుందని తెలిపారు. పోలవరం నుంచి వచ్చే నీటితో అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువును నింపుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల మొదటి వారంలో అనకాపల్లికి గోదావరి నీటిని తీసుకువస్తామని సీఎం ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లికి నీరు పారిస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులను రూ.29 కోట్లతో చేపడతామని, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. 30 ఏళ్ల క్రితం శ్రీకారం చుట్టిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల31న ప్రారంభిస్తున్నామని సీఎం ప్రకటించారు. రెండేళ్లలో రాష్ట్రంలో రూ.2,250 కోట్లను అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామని తెలిపారు.

**పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి :** అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలు రావడం మాత్రమే కాదని సీఎం అన్నారు. పరిశుభ్రమైన ప్రాంతాలు, స్వచ్ఛమైన పర్యావరణం కూడా అభివృద్ధిలో భాగమేనని చెప్పారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత, సమాజహితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్నీ మనవే అన్న భావనతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ధర్మ కోనేరు పునరుద్ధరణ చేపట్టడాన్ని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను సీఎం అభినందించారు. మన ఊరు--మన బాధ్యత సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇల్లు, వీధి, కార్యాలయం, పాఠశాల, మార్కెట్.. ప్రతి ప్రదేశం పరిశుభ్రంగా ఉన్నప్పుడే స్వచ్ఛమైన పర్యావరణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గ్రామాన్ని జీరో వేస్ట్ గ్రామంగా మార్చాలని, ఉత్పత్తి అయ్యే ప్రతి వ్యర్థాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తను గుట్టలు గుట్టలుగా పోగేశారని, వర్షాల సమయంలో ఆ చెత్త వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయన్నారు. చెత్త నుంచి సంపద సృష్టిస్తామని చెప్పినప్పుడు ఆశ్చర్యంగా చూశారని, ఇప్పుడు చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నామని చెప్పారు. స్వచ్ఛ రథాల ద్వారా గ్రామాల్లో వ్యర్థాలను సేకరించి, వాటికి ప్రతిఫలంగా నిత్యావసర సరుకులు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతం పెంచేలా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. స్వయం పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. గత పాలకులు సంక్షేమం పేరుతో రోడ్లను పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం రోడ్ల రూపురేఖలు మార్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.

**రాజకీయాల్లో చెత్తనూ తొలగించాలి..** ప్రజలు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ప్రజలు మంచి నాయకత్వాన్ని ప్రోత్సహించినప్పుడే రాజకీయ నాయకులు కూడా తప్పులు చేయకుండా ఉంటారని చెప్పారు. మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు మంచి--చెడును విశ్లేషించి మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 2019--24 మధ్య ఐదేళ్లలో గత ప్రభుత్వం విధ్వంసం, నేరాలనే నమ్ముకుందని సీఎం విమర్శించారు. నకిలీ, కల్తీ మద్యం కారణంగా 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారని ఆరోపించారు. ఇష్టానుసారంగా కల్తీ మద్యం వ్యవహారాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో నచ్చని వారి భూములను 22ఏలో పెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం కింద రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను సరిదిద్దేందుకే తమకు మూడేళ్ల సమయం పడుతోందని సీఎం అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా గత పాలకులు వ్యవహరించారని ముఖ్యమంత్రి విమర్శించారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు 300కు పైగా పిటిషన్లు దాఖలయ్యాయని సీఎం తెలిపారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగ నియామకాలు చేపడితే, ఏడాది తర్వాత డీఎస్సీపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచేలా గతంలో వ్యవహరించారన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ... వారిని ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుంటే... క్రీడా కోటాలో ఉద్యోగాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించడం సరికాదన్నారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని స్పష్టం చేశారు. గ్రూప్-1 సర్వీసు పరీక్షల మూల్యాంకనంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని సీఎం ఆరోపించారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దడంతో అర్హులైన అభ్యర్థుల భవిష్యత్తు అంధకారమైందన్నారు. ప్లంబర్లు, ఇంటి పనివారు, అటెండర్లు, ఎలక్ట్రీషియన్లతో గ్రూప్-1 సర్వీసు పేపర్లు దిద్దించారని ఆరోపించారు. ఆ వాస్తవాలు వెలుగులోకి వస్తున్న సమయంలో డీఎస్సీపై ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**అసమానతలు తగ్గాలి...పేదరికం పోవాలి :** ఆర్థిక అసమానతలు తగ్గి ప్రతి ఒక్కరి ఆదాయం పెరగాలని సీఎం అన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధికి అసలైన బెంచ్‌మార్క్ అని చెప్పారు. దీపం--2.0 ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన మొత్తాన్ని నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చెప్పారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వచ్చే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. 2047 నాటికి భారత్ అగ్రదేశంగా, వికసిత్ భారత్‌గా అవతరిస్తుందని సీఎం అన్నారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా 2047 నాటికి అధిక తలసరి ఆదాయంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేష్, చింతకాయల విజయ్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కలల సాకారం..



ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆయా జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సీఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి... 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగా-గోదావరి- కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను. ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో సమస్యలు తీరిపోతాయి. దేశానికే నీటి సమస్య పరిష్కారమై నీటి భద్రత వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ నెల 31 తేదీన వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల చేస్తాం. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇస్తాం. సెప్టెంబరులోనే హార్టికల్చర్ హబ్‌కు ఫౌండేషన్ వేస్తాం. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు ఉద్యాన ఉత్పత్తుల్ని ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. గత పాలకులు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధితో పాటు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజల్ని కోరుతున్నాను."అని ముఖ్యమంత్రి అన్నారు.

**పునరావాస ప్యాకేజీ పై నిర్వాసితుల సంతృప్తి :** గత ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని.. నాటి సీఎం ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు పరిహారం అడుగుతామని నోటీసులు ఇచ్చి బయటకు రాకుండా చేశారని.. ప్రాజెక్టు కింద పొలాలను కోల్పోయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సంతోషం కలిగించిందని వెలిగొండ నిర్వాసిత రైతు కాశిరెడ్డి అన్నారు. చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని.. తాము కలగా భావించిన ప్రాజెక్టు తమ కళ్ల ముందే సాకారమైందని..తమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రావటం సంతోషంగా ఉందని నిర్వాసిత రైతు బోగెం శ్రీనివాసులు అన్నారు. తమకు పరిహారం పూర్తిగా అందించిందని.. కాలనీల్లో వసతుల కల్పన బాగుందని నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవటం సంతృప్తిగా ఉందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, వెలిగొండ నిర్వాసితులు పాల్గొన్నారు.

## నల్లమల సాగర్‌కు
# కృష్ణా జలాలు

ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ జిల్లాల ప్రజల దశ, దిశ మారబోతోందని ఆయన అన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలిగొండకు శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆయనే, నేడు ముఖ్యమంత్రిగా వెలిగొండను ప్రారంభించబోతుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు.

ఈ ప్రాజెక్టు వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగు, 23 లక్షల మందికి త్రాగు నీరందుతుందని ఆయన చెప్పారు. అలాగే వెలిగొండ నిర్వాసితులకు మూడు దశల్లో కేవలం 40 రోజుల వ్యవధిలో 760 కోట్ల రూపాయలను అందజేయటం, నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న బాధ్యతకు, ఆదరాభిమానాలకు నిదర్శనం అన్నారు. వెలిగొండ కు భూములు ఇచ్చిన త్యాగాధనులకు పరిహారం ఇచ్చాకే, నీళ్ళు వదలాలని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2250 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రెండేళ్లలో ఇచ్చిన సంగతి కూడా ఆయన తెలియజేశారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ళలోనే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు 3 వేల కోట్లు పరిహారం అందజేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు లో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని రామానాయుడు హామీ ఇచ్చారు. కాగా నాడు గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో వెలిగొండ పనులు పూర్తవ్వకుండా, జగన్ జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశాడన్నారు. ఎల్ నినో వంటి క్లిష్ట సమయం లో నల్లమల సాగర్ కు 10.7 టీఎంసీ ల కృష్ణా జలాలను తీసుకొస్తున్నా మంటే చంద్రబాబు ముందుచూపుకి, దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. భవిష్యత్ లో వెలిగొండ నీళ్లతో ప్రకాశం జిల్లా సస్యశ్యామలం కాబోతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంఛార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు పాల్గొన్నారు.

# సంస్కరణలు పూర్తయ్యాయి..

- ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం: మంత్రి నారా లోకేశ్
- విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
- హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ
- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే నంబర్ వన్ గా నిలుపుతామని ప్రకటన



ప్రజాభూమి ప్రతినిధి, విజయనగరం : రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణల శకం పూర్తయిందని, ఇకపై నూరు శాతం ఫలితాలు సాధించడమే అందరి లక్ష్యం కావాలని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయనగరం దాసన్నపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజాప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు పూర్తయ్యాయని, ఇప్పుడు పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. గత ఏడాది సంస్కరణల ఫలితంగా అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, అయితే ఇది తొలిమెట్టు మాత్రమేనని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫలితాలతో సంతృప్తిగా లేరని, నూరు శాతం ఫలితాలనే ఆశిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా ఒక క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో ఒత్తిడి లేని విధంగా వినూత్న పద్ధతుల్లో మెళకువలు నేర్పాలని సూచించారు.యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో వలస కుటుంబాలను, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను చూసి చలించిపోయానని, అప్పుడే విద్యారంగంలో సంస్కరణలు తేవాలని నిర్ణయించుకున్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. విద్యాశాఖ ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమని తాను నమ్ముతానని పేర్కొన్నారు.

విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక 10 వేల పాఠశాలల్లో 'వన్ క్లాస్ వన్ టీచర్' విధానం తెచ్చామని, డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. ఈ ఏడాది మరో డీఎస్సీ ద్వారా అదనంగా 3 వేల పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటించడం, ఉత్తమ ఉపాధ్యాయులను శిక్షణ కోసం సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు పంపడం వంటివి చేపట్టామన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల ఆలోచనా విధానం కూడా మారుతోందని, వారిని అర్థం చేసుకుని బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నేపథ్యంలో నైతిక విలువల ఆవశ్యకతను గుర్తించి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు గారి ద్వారా ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనేతర భారాన్ని పూర్తిగా తగ్గించామని, వారికి అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అత్యుత్తమ విద్యావిధానాన్ని రూపొందించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇంటింటా నెట్‌జీరో...
# ఆదర్శ గ్రామాలే లక్ష్యం

ఇంటింటా సౌర విద్యుత్ వినియోగం, పరిశుభ్రమైన వంట విధానాలు, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ, మురుగునీటి నిర్వహణ వంటి చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

**వంటింటి వ్యర్థాలే సేంద్రియ ఎరువులు :** నెట్‌జీరో కార్యక్రమాలను అమలు చేస్తున్న జె. మహేశ్వరరావు నివాసాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. మహేశ్వరరావు, ఆయన సతీమణి ఇంట్లో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటి నుంచి వెలువడే తడి వ్యర్థాలను ప్రత్యేక కంపోస్టింగ్ గుంతల్లో వేస్తూ.. అక్కడికక్కడే సేంద్రియ ఎరువుగా మార్చుతున్న విధానాన్ని సీఎంకు చూపించారు. ఇలా ఇంట వండే తడి వ్యర్థాలను ఎరువుగా మార్చడం వల్ల ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గుదలతో పాటు వ్యర్థాల సేకరణ, రవాణా, నిర్వహణకు అయ్యే శ్రమ కూడా తగ్గుతుందని వివరించారు. వ్యర్థాన్ని సమస్యగా కాకుండా వనరుగా మార్చే ఈ విధానం గ్రామాల్లో విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారం :** ఇంటి నుంచి వెలువడే మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా నిర్దేశిత గుంతల్లోకి మళ్లించే ఇన్‌సిటు వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్ విధానాన్ని కూడా సీఎం పరిశీలించారు. దీంతో కాలనీ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు దోమలు, ఈగల వృద్ధిని నియంత్రించవచ్చని లబ్ధిదారు వివరించారు. ఈ విధానం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు కుటుంబాలకు, చుట్టుపక్కల ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించేలా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇండక్షన్ స్టవ్ పనితీరును కూడా లబ్ధిదారు ముఖ్యమంత్రికి వివరించారు. దీపం పథకం కింద ప్రభుత్వం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నప్పటికీ.. ఇండక్షన్ స్టవ్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగించడం ద్వారా గ్యాస్‌పై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇండక్షన్‌తో వంట వేగంగా, పరిశుభ్రంగా ఉండటంతో పాటు గ్యాస్ సిలిండర్ల వినియోగం తగ్గుతుందని వివరించారు. అనంతరం ఇంటిపై ఏర్పాటు చేసిన 3 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్‌ను సీఎం పరిశీలించారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌ను వినియోగించడం ద్వారా అదనపు విద్యుత్ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం లబ్ధిదారు కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్ఫీ దిగారు.

## తెలంగాణలో విద్యా,పరిశోధనలకు
# కేంబ్రిడ్జ్ సహకారం

తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతోపాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తులు అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది' అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

## నైరుతి పవనాల్లో
# తీవ్ర అసమానతలు..

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి.పలు రాష్ట్రాలు భారీ వర్షపాతం లోటుతో సతమతమవుతున్నాయి. హరియాణాలో 45 శాతం, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 40 శాతం చొప్పున వర్షపాతం తక్కువగా నమోదైంది. పంజాబ్‌లో 32 శాతం, కర్ణాటకలో 25 శాతం లోటు కొనసాగుతోంది. దీనికి పూర్తి విరుద్ధంగా, ఒడిశాలో 25 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా, జమ్మూకశ్మీర్‌లో 6 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. వాతావరణ వ్యవస్థలు పదేపదే మధ్య, తూర్పు భారతదేశంలో కేంద్రీకృతం కావడంతో ఉత్తర, వాయవ్య, దక్షిణ ప్రాంతాలు పొడిగా మిగిలిపోతున్నాయి.జూన్‌లో బలహీనంగా ప్రారంభమైన రుతుపవనాలు, జులైలో కాస్త మెరుగుపడినా, ఆగస్టులో లోటు మళ్లీ 11 నుంచి 13 శాతం వద్ద స్థిరపడింది. ప్రభుత్వం గుర్తించిన 262 వర్షాభావ ప్రభావిత జిల్లాల్లో దాదాపు సగం జిల్లాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతమే నమోదవుతోంది. ఇది వర్షాధార వ్యవసాయంపై తీవ్ర ఆందోళనలకు కారణమవుతోంది. రానున్న రోజుల్లో మధ్య, తూర్పు, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ, ఇలా అడపాదడపా కురిసే భారీ వర్షాలు.. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వర్షాభావాన్ని పూర్తిగా భర్తీ చేయలేవని స్పష్టం చేస్తున్నారు. రుతుపవనాల చివరి దశలోనూ ఈ ప్రాంతీయ అసమానతలు కొనసాగే అవకాశం ఉందని అంచనా.



ప్రజాభూమి





# భారత ఉపరాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీగా ముందస్తు భద్రతా ఏర్పాట్లు

## అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలి

## కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఈ నెల 24న భారత ఉపరాష్ట్రపతి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన భద్రతా, ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు.శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఎస్పీజీ అధికారులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉపరాష్ట్రపతి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో ఏలూరు జిల్లా ముసునూరు మండలం పుసునూరు గ్రామానికి వెళ్లి కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి విమానాశ్రయానికి చేరుకోనున్న నేపథ్యంలో రూట్ భద్రత, కాన్వాయ్, ట్రాఫిక్, ప్రోటోకాల్ తదితర అంశాలపై సమీక్షించారు.విమానాశ్రయంలో కంట్రోల్ రూమ్, గ్రీన్ రూమ్, వీఐపీ రిసెప్షన్, పార్కింగ్ తదితర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, కాన్వాయ్ మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కీలక ప్రాంతాల్లో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాంబ్ డిస్పోజల్, వీడియో బృందాలతో ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య బృందాలు, అంబులెన్సులు, అత్యవసర వైద్య పరికరాలు, ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలని, పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో అత్యవసర వైద్య సేవలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గన్నవరం పోలీస్ స్టేషన్‌ను అవసరమైన ఏర్పాట్లతో సేఫ్ హౌస్‌గా సిద్ధం చేయాలని సూచించారు.ఉపరాష్ట్రపతికి అందించే ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, విమానాశ్రయం పరిసరాలు, రూట్‌లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అన్ని శాఖలు ఎస్పీజీ సూచించిన భద్రతా ప్రోటోకాల్‌ను తూచా తప్పకుండా పాటిస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో, పూర్తి అప్రమత్తతతో నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో ఎస్పీజీ అధికారులు, ఇన్‌చార్జ్ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఏకే దేశ్వాల్, విమానాశ్రయ సీఎస్‌వో కె. ధర్మేంద్ర, గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రమణ్యం, గన్నవరం తహసీల్దార్ శివయ్య, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధి కారులు, స్పెషల్ బ్రాంచ్ సీఐ వై. సత్యకిషోర్, పోలీస్, వైద్య, అగ్నిమాపక, విమానాశ్రయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంగినపూడి తీరంలో 63 అడుగుల శోభాయాత్ర

## నేడే మట్టి సమర్పణ మహోత్సవం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




మచిలీపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మంగినపూడి బీచ్ వద్ద రూపుదిద్దుకుంటున్న 63 అడుగుల భారీ వినాయక విగ్రహ తయారీకి సంబంధించి మట్టి సమర్పణ కార్యక్రమం ఆదివారం శోభాయాత్రగా వైభవంగా జరగనుంది.

ఈ వివరాలను సాగర తీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి నాయకులు శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.మచిలీపట్నం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సమావేశ హాలులో కమిటీ అధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శోభాయాత్ర ఏర్పాట్లను వివరించారు.కార్యక్రమ విశేషాలు:ప్రారంభం: ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బందరులోని 'మూడు స్తంభాల సెంటర్' వద్దగల వినాయకుడి గుడి నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుంది.ముఖ్య అతిథి: రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఈ శోభాయాత్ర సాగనుంది.విశేష భాగస్వామ్యం: మచిలీపట్నంతో పాటు పరిసర 12 గ్రామాల ప్రజలు, దాదాపు 5 వేల మంది భక్తులు ఆయా ప్రాంతాల నుంచి సేకరించిన మట్టితో ఈ శోభాయాత్రలో పాల్గొంటారు.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల రథాలు: విజయవాడ కనకదుర్గమ్మ, అన్నవరం సత్యనారాయణ స్వామి, ద్వారకాతిరుమల, మరియు మచిలీపట్నం పాండురంగ స్వామి ఆలయాలకు చెందిన ప్రత్యేక రథాలు ఈ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.మంగళ హారతులు: కోనేరు సెంటర్ వద్ద 108 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రకు హారతులు పడతారు. బీచ్ రోడ్డులోని అన్ని గ్రామాల ప్రజలు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేశారు.ఆ ఆధ్యాత్మిక శోభాయాత్రను భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.



# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రతోనే పర్యావరణ పరిరక్షణ

## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి: టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణ జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ పరిధిలోని వన్నూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ఘనంగా నిర్వ హిం చారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పాఠశాల ఆవరణలో గ్రామస్థులు, నాయకులతో కలిసి ఆయన పారిశుధ్య పనులు చేపట్టి ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ప్లాస్టిక్ వాడకంతో తీవ్ర ఆరోగ్య సమస్యలు:ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్‌ను దూరం పెట్టినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను ఆయన వివరించారు:నీటి కాలుష్యం: ప్లాస్టిక్ వ్యర్థాలు ఏళ్ల తరబడి భూమిలో కలవక నీటి వనరులను తీవ్రంగా కలుషితం చేస్తున్నాయి.తీవ్ర అనారోగ్య సమస్యలు: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం, ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థాలు తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు మరియు తీవ్ర ఆరోగ్య ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.ప్రజలందరూ సమన్వయంతో పనిచేసి వన్నూరు గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత నమూనా గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్, నాయకులు గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, చీటికేనేటి సీతారామయ్య, సిద్దిరెడ్డి పాండురంగరావు, వంకా కాశీ, జొన్నల రాము, జొన్నల రామాంజినేయులు, అడ్డాల సుగ్రీవుడు, వంకా భైరవమూర్తి, గణపబ త్తుల నాగ పాము, గణపబత్తుల యేసురాజు, ఈవన నాగేశ్వరావు, ప్రకాశరావు, పసుపులేటి నాంచా రయ్య, కమ్మగట్టి బాబురావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సిబ్బంది, ANMలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, గోకపై విజయకుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోవా సీఎంకు ఘన స్వాగతం

## - పర్యాటకం, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో పరస్పర సహకారానికి అవకాశం

## - కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

గోవా ముఖ్యమంత్రి డా. ప్రమోద్ సావంత్ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రావడం సంతోషకరమైన విషయమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయనకు ఘన స్వాగతం పలికారు. దేశంలో అభివృద్ధి, సుపరిపాలనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రుల్లో ప్రమోద్ సావంత్ ఒకరని పేర్కొన్నారు. గోవాలో పర్యాటక రంగంతో పాటు పరిశ్రమలు, నూతన వ్యాపారాలు, ఉపాధి అవకాశాల అభివృద్ధికి అక్కడి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా యువతకు కొత్త అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం విషయంలో గోవా ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాల మధ్య పర్యాటకం, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో పరస్పర సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రెండు రాష్ట్రాలు తమ అనుభవాలను, విజయవంతమైన విధానాలను పరస్పరం పంచుకోవడం ద్వారా ప్రజలకు మరిన్ని ప్రయోజ నాలు అందించవచ్చన్నారు. గోవా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌తో పంచుకోవడం ద్వారా రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని వాసంశెట్టి సుభా ష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ కూడా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ రంగాల్లో గోవాతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గోవా పర్యాటక రంగంలో సాధించిన విజయాలు, అక్కడి అనుభవాలు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఉపయోగపడేలా పరస్పర సహకారాన్ని పెంచుకోవడానికి ప్రమోద్ సావంత్ పర్యటన మంచి వేదికగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అంశాల్లో రెండు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ నేపథ్యంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఆంధ్రప్రదేశ్ పర్యటన రెండు రాష్ట్రాల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి రంగాల్లో కొత్త అవకాశాలకు నాంది పలుకుతుందని ఆయన ఆకాంక్షించారు.

# మచిలీపట్నం నర్సింగ్ కళాశాలలో ఘనంగా 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో పలు పరిశుభ్రత, అవగాహనా కార్యక్రమాలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జెడ్. రోజా రమణి, నోడల్ అధికారి బి. పద్మావతి (అధ్యాపకురాలు) పర్యవేక్షణలో ఆసుపత్రి ప్రాంగణంలో ఈ కింది ముఖ్య కార్యక్రమాలు చేపట్టారు:మొక్కలు నాటే కార్యక్రమం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.పరిశుభ్రత & వ్యర్థాల ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు, బయో మెడికల్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కంపోస్ట్ పిట్ల వినియోగంపై పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.చేతుల పరిశుభ్రతపై అవగాహన: నర్సింగ్ సిబ్బందికి, విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ విధానాలు, ఆసుపత్రి పరిశుభ్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు.చైతన్య ర్యాలీ & ప్రతిజ్ఞ: "పరిశుభ్రత మరియు శుభ్రత కార్యక్రమాలు" అనే నినాదాలతో నర్సింగ్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌ను 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర'గా తీర్చిదిద్దేందుకు ప్రిన్సిపాల్ రోజా రమణి ఆధ్వర్యంలో అందరూ కలిసి సముచిత ప్రతిజ్ఞ చేశారు.హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జెడ్. రోజా రమణి, నోడల్ అధికారి బి. పద్మావతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలా ప్రసాద్, విభాగాధిపతి డాక్టర్ భగత్ సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ భానుమూర్తి, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసరావుతో పాటు నర్సింగ్ కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఆసుపత్రి నర్సింగ్ మరియు పారిశుధ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశోధనలు సమాజహితం కోసమే కావాలి

## ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ ఎస్.పి. ధనవేల్ పిలుపు

## కృష్ణా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

భాష, సంస్కృతులపై జరిగే పరిశోధనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సామాజిక అంశాలను స్పృశించేలా ఉండాలని ఐఐటీ చెన్నై (మద్రాస్) ఆచార్యులు ఎస్.పి. ధనవేల్ సూచించారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అతిథి ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిశోధనా విద్యార్థులు సమకాలీన సామాజిక సమస్యలను అర్థం చేసుకుంటూ పరిశోధనలు సాగించాలని కోరారు. పరిశోధనా క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన పద్ధతులు, పరిశోధకుల బాధ్యతలను పలు ఉదాహరణలతో వివరించారు.అకడమిక్ దిగ్గజాల భాగస్వామ్యం:ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష పాల్గొని పరిశోధనల విశిష్టతను ప్రస్తావించారు.ఈ సదస్సులో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. కోటేశ్వరరావు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. వీరబ్రహ్మాచారి, పరిశోధన అభివృద్ధి విభాగం సమన్వయకర్త ఆచార్య మారుతి, విజయవాడ ఎన్టీఆర్ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ ఆచార్య దిలీప్‌లతో పాటు వివిధ విభాగాల ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందిద్దాం..

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని వారసత్వంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరి బాధ్యతగా భావించి పూర్తి స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్ పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగం గా శనివారం మచిలీపట్నం నగరం మూడు స్తంభాల సెంటర్ సమీపంలోని మచిలీపట్నం–విజయవాడ జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జి కలెక్టర్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి స్వయంగా చీపురు పట్టి రహదారి పరిసరాలను శుభ్రం చేసి, చెత్తాచెదారాలను తొలగించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సా ధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భవిష్యత్ తరాలకు ఎలాంటి పర్యావరణాన్ని వారసత్వంగా అందిస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు ఆస్తులు కూడబెట్టడం మాత్రమే కాదని, వారికి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన పర్యావరణాన్ని కూడా వారసత్వంగా అందించాలని పేర్కొన్నారు.ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయ డం, బహిరంగ ప్రదేశాల్లో పేపర్లు, చెత్తాచెదారాలను ఎక్కడపడితే అక్కడ వేయ కుండా చూడటం, పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మనకు లభించిన పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాకుండా, మనకు అందిన దానికంటే మరింత మెరుగైన పర్యావరణాన్ని భావితరాలకు అందించడమే నిజమైన బాధ్యత అని తెలిపారు.స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కార్యాలయాలకే పరిమితం చేయకుండా ప్రతి ఇంటికీ, ప్రతి ప్రాంతానికీ తీసుకెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమాలకు వివిధ ప్రభుత్వ శాఖలు నిరంతరం భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొంటూ, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పరిశుభ్రత, పర్యావరణ



పరిరక్షణ విషయంలో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అందరూ భాగస్వాములు కావాలని, స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు తమ వంతు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తూ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంఠేశ్వరరెడ్డి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దయాకర్, బిసి సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రాధిక, తదితర అధికారులు, ఉద్యోగులు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే నవ సమాజ నిర్మాతలు

## గాంధీ విద్యాలయంలో వేమూరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత పుస్తకాల పంపిణీ

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల భుజస్కందాలపైనే ఆధారపడి ఉందని, వారే రేపటి నవ సమాజ నిర్మాణాలని మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ఉద్ఘాటించారు. శనివారం స్థానిక చారిత్రాత్మక గాంధీ విద్యాలయంలో 'వేమూరి సేవా ట్రస్ట్' అధినేత వేమూరి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.గాంధీ విద్యాలయం పాలకమండలి నిర్వాహకులు చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ముఖ్య అతిథు ల ప్రసంగాల విశేషాలు:గాంధీ విద్యాలయం చరిత్ర గర్వకారణం– మోటమర్రి బాబా ప్రసాద్: ఎం తో ఘన చరిత్ర కలిగిన గాంధీ విద్యాలయంలో వేమూరి సేవా ట్రస్ట్ ద్వారా పుస్తకాల పంపిణీ ప్రారంభించడం అభినందనీయమని బాబా ప్రసాద్ కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.చట్టాలపై అవగాహన పెంచుకోవాలి – లంకిశెట్టి బాలా జీ (మాజీ అధ్యక్షులు, బార్ అసోసియేషన్):విద్యార్థులు చిన్ననాటి నుంచే సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అవాంఛనీయ, చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. ఆయన విద్యార్థులకు పోక్సో (POCSO) చట్టం మరి యు మోటార్ వాహనాల చట్టాలపై ప్రాథమిక అవగాహన కల్పించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎద గడానికి మంచి స్నేహితులను ఎంచుకోవడమే తొలిమెట్టు అని స్పష్టం చేశారు.కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి – చందమామ బాబు (వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు):మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీ జే అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థి పెద్ద కలలు కనాలని, వాటిని నెర వేర్చుకోవడానికి నిరంతరం కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, నిర్వహణ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు సేవ చేయడంలో వేమూరి సేవా ట్రస్ట్ చూపుతున్న చొరవను పలువురు ప్రశం సించారు.



## ఆయిల్ పామ్ రైతులను దళారుల మోసాల నుంచి కాపాడాలి

ప్రజాభూమి ఏలూరు




.ఆయిల్ పామ్ రైతులను కంపెనీలు, దళారుల దోపిడీ నుంచి కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు డిమాండ్ చేశారు.ఏలూరు అన్నే భవన్‌లో శనివారం వారు మాట్లాడుతూ,కొన్ని వే-బ్రిడ్జ్ కాటాల వద్ద రైతుల ఆయిల్ పామ్ గెలలపై రాత్రివేళ నీళ్లు కొట్టి బరువు పెంచుతున్నారని ఆరోపించారు. నీటి శాతం ఎక్కువగా ఉందనే కారణంతో ఫ్యాక్టరీలు ధర తగ్గిస్తుండటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు.గత నెలలో టన్నుకు రూ.450 వరకు ధర తగ్గి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు.కాటాల వద్ద నీళ్లు కొట్టడం, తూకాల్లో మోసాలను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర అందేలా చూడాలని కోరారు. పచ్చి గెలల పేరుతో ఆయిల్ పామ్ ఫ్రూట్ ఏరివేతను ఆపాలని, పెదవేగిలో ఆయిల్‌ఫెడ్ నూతన కర్మాగారం నిర్మాణానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై భవిష్యత్తులో ఆందోళనలు చేపడతామని తెలిపారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పాలకొల్లు మండలం వెలివెల గ్రామానికి చెందిన జక్కం వెలగలమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స చేయించడానికి డబ్బులు లేక కుటుంబం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో ఆమె కుమారునికి తెలిసిన వారు వాకర్స్ క్లబ్ పాలకొల్లును సంప్రదించమని కోరగా వెంటనే స్పందించిన క్లబ్ సభ్యులు ఆమె కుమారుడు జక్కం సాయి కి క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు చేతుల మీదుగా 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, కర్రి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన ట్రస్ట్ కు 1,00,116/- లు విరాళం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు శనివారం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు 1,00,116/- లు ఎర్రం శెట్టి అనిల్ కుమార్, లక్ష్మీ సాయి చంద్రిక ఎర్రం శెట్టి పద్మారావు ఆయన కుటుంబ సభ్యులు శాశ్వత నిత్య అన్నదానం ట్రస్టుకు విరాళంగా అందజేశారు. వీరికి శ్రీ స్వామివారి తరుపున శేష వస్త్రం ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు ఆలయ కార్య నిర్వహణ అధికారి ముత్యాల శ్రీనివాసరావు సత్కరించారు వారికి శ్రీ స్వామి వారి ఫోటో అందజేసినారు ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ గారు కిష్టప్ప గారు వారికి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మీసాల రామచంద్రరావు ముత్యాలు శ్రీనివాసరావు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరులో ఘనంగా చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ఏలూరు



స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ.. చిరంజీవి సినీ రంగంలోనే కాకుండా సేవా రంగంలోనూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. రక్తదానం, నేత్రదానం, వైద్య శిబిరాలు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలతో మానవతావాదిగా గుర్తింపు పొందారని కొనియాడారు.చిరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.చిరంజీవి కుమార్తె సుష్మిత ఏర్పాటు చేసిన మెగా యూత్ ఫోర్స్‌లో ఏలూరు నియోజకవర్గానికి నియమితులైన కట్టా ఆది, దేవబత్తుల అరవింద్, రామిశెట్టి కళ్యాణ్‌లను అభినందించారు. రానున్న రోజుల్లో మెగా అభిమాన సంఘాలు, మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మెగా అభిమాన సంఘాల నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీలో ఉచిత శిక్షణ


ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:




తోటపల్లి హీల్ అలేఖ్య ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో 12 నెలల ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని హీల్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి, గణితంలో కనీసం 70 శాతం మార్కులు సాధించిన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు అర్హులన్నారు. ప్రవేశ పరీక్షలో గణితం, ఇంగ్లీష్, ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలపై అర్హత సాధించాల్సి ఉంటుందన్నారు. శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి, పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వం, ఉద్యోగ అవకాశాలకు సహాయం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 91000 24438, 94412 01787 నంబర్లను కార్యాలయ వేళల్లో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగామెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు



నూజివీడు బస్టాండ్ సెంటర్‌లో మెగాస్టార్ పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిరంజీవి యువత ముఖ్య నాయకుడు ముమ్మలనేని సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా తన ప్రతిభ, కృషితో అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది మంది అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి చిరంజీవి అని కొనియాడారు. సినీ రంగంతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్న చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు



మెగాస్టార్ పద్మవిభూషన్ కొణిదెల చిరంజీవి 71 వ జన్మదిన పుట్టినరోజు శుభాకాంక్షలునూజివీడు బస్టాండ్ సెంటర్ లో పుట్టినరోజు సందర్భంగా నూజివీడు జనసేన పార్టీ నాయకులు చిరంజీవి యువత ముఖ్య నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం ని అభినందించారు ఈ శుభకార్యానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ ఫైర్ బ్రాండ్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ గారు విచ్చేసి మెగా అభిమానులు సమక్షంలో బాస్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి చిరంజీవి గారి సేవా గుణాలు గురించి అభినందిస్తూ కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా మరీదు శివరామకృష్ణ మాట్లాడుతూ చిరంజీవి ఒక శిఖరం ఆయన "ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి తెలుగు సినిమా ఇండస్ట్రీని తన టాలెంట్‌తో షేక్ చేసిన స్టార్ ఎవరో తెలుసా టాలెంట్‌తో తొక్కేశాడు మంచితనంతో గెలిచేశాడు హార్డ్‌వర్క్‌తో చరిత్ర సృష్టించాడు ఆయనే మెగాస్టార్ చిరంజీవిసినిమా రంగంలోకి ఎలాంటి గాడ్‌ఫాదర్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి తన టాలెంట్‌తో ఒక్కో మెట్టు ఎక్కుతూ కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి.డ్యాన్స్ అయినా... ఫైట్స్ అయినా... యాక్టింగ్ అయినా...తనదైన స్టైల్‌తో తెలుగు సినిమాకు కొత్త ట్రెండ్ తీసుకొచ్చారు.కానీ ఆయనను స్టార్‌గా నిలబెట్టింది కేవలం సినిమాలు మాత్రమే కాదు...మంచితనం, సేవా కార్యక్రమాలు, కష్టపడే తత్వం కూడా.ఎంత ఎత్తుకు ఎదిగినా అభిమానులకు దగ్గరగా ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత.అందుకే చిరంజీవి పేరు ఒక హీరో పేరు మాత్రమే కాదు ఒక శకం ఒక స్ఫూర్తి ఒక మెగాస్టార్ అని కొనియాడారు.

## పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు



ముసునూరు మండలం కాట్రేనిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగామొక్కలను నాటి, అందరరీ చేత జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆలోచన చేసి, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎంతో కీలకమైనది అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని, ప్రతి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ద గలమని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి--పొడి చెత్తను వేరువేరుగా మన ఇంటికి వచ్చిన క్లాప్ మిత్రాలకు అందజెయ్యాలని అన్నారు. ఎక్కడ కూడా గుంటలలో మురుగునీరు నిల్వలు లేకుండా చూసి, డ్రైనేజీలు ఆయిల్ బాల్స్ వేసి దోమలు పెరగకుండా, అంటువ్యాధులు ప్రబలు కుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని అన్నారు. ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వినియోగాన్ని పూర్తిగా మానివేసి, వాటిస్థానంలో గన్ని, క్లాత్ బ్యాగులను వినియోగించుకోవాలని అన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, ప్రజలు భాగస్వామ్యంలో ఆదర్శంగా నిలిపేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళలు, విద్యార్థులు సమన్వయంతో పని చేస్తే, లక్ష్యాలను అధిగమించ వచ్చునని తెలిపారు. నా ఇల్లు, నా వీధి, నా గ్రామం, నా పట్టణం అనుకుని స్వచ్ఛంగా ఉండాలనే సంకల్పంతో ముందుకు రావాలని అన్నారు. మన జిల్లాను స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, పచ్చగా, అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదులు అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేసారని, వాటిని పూర్తిచేయాలని, ఉపాధ్యాయులు కొరత ఉందని, ఖాళీలు భర్తీ చెయ్యాలని గ్రామస్తులు కోరగా, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సందీప్ రెడ్డి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, తహశీల్దారు ప్రశాంతి, యంపిడివో ఏసుబాబు, మండల అటవీశాఖ అధికారి త్రివేణి, వివిధ శాఖలు అధికారులు, ప్రధానోపాధ్యాయులు కుసుమకుమారి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాన్ టీచింగు సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు కార్యక్రమాన్ని జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్, అనంతరం సేవా కార్యక్రమాలను చేపట్టారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో చిరంజీవి అభిమానులకు ప్రత్యేకత ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు చిరంజీవి అభిమానులు చిరునామాగా మారారనడంలో సందేహం లేదు అన్నారు. ఇదే విధంగా చిరంజీవి అభిమానులు మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అనంతరం స్థానిక పంచాయతీ శానిటేషన్ సిబ్బందిని ఘనంగా సత్కరించి, నూతన వస్త్రాలు, నగదును బహుకరించారు. ఇదే క్రమంలో స్థానిక కరాటం రంగనాయకమ్మ సామాజిక ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు తీగల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి జిఎస్ఎన్ నాయుడు, కార్యదర్శి ఏలేటి ఏడుకొండలు, టీ నర్సాపురం జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ అడపా నాగరాజు , కొయ్యలగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ప్రెసిడెంట్ తోట రవి , జనసేన పార్టీ నాయకులు పాదం నాగకృష్ణ, పూనం ఆదిత్య , సింగలూరి ఏసుబాబు , పాదం నాగకృష్ణ , క్రైగల సూరిబాబు, కొక్కెర పద్మరాజు, వెలగల శ్రీను కరాటం సతీష్ , తుస్తి చిన్న వెంకటేష్, తామ శ్రీను, స్థానిక నాయకులు మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలు కనుగుణంగా పనిచేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య

ప్రజా భూమి ప్రతినిధి,కామవరపుకోట.



సిద్ధాంతమే ఊపిరిగా ప్రజలే బలంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమ చరిత్రలో కొంతమంది నాయకులు రాజకీయ పదవులను అలంకరించి వ్యక్తులుగా కాకుండా ఒక భావజాలానికి విలువల రాజకీయానికి ప్రజల పట్ల అచంచలమైన నిబద్రతకు ప్రత్యేకలుగా నిలిచిన వారిలో అరుదైన నాయకులలో సురవరం సుధాకర్ రెడ్డి ఒకరిని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సురవరం సుధాకర్ రెడ్డి ఆశల ఆశయాల గురించి వివరించారు శనివారం కామవరపుకోట సిపిఐ కార్యాలయంలో సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి వర్ధంతి సభ మండల కన్వీనర్ టీవీఎస్ రాజు అధ్యక్షతన జరిగినది. ముందుగా సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ సీనియర్ నేత మామిళ్ళపల్లి వసంతరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షునిగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఆయన సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్లమెంటు సభ్యునిగా ప్రజా సమస్యలపై దున్నేవానికి భూమి అనే నినాదంతో పార్లమెంటులో గళం విప్పి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి పలు సమస్యలు పరిష్కరించాలని ఆయన గళమెత్తారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డిహెచ్ రంగనాథం, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జీ సత్యనారాయణ,జి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.ద

## జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట

అంగన్వాడి కార్యకర్తలకు నూతన విద్యా విధానం లో భాగంగా "జ్ఞానజ్యోతి" శిక్షణా కార్యక్రమం రెండవ దఫా మూడు రోజుల కార్యక్రమం జిల్లా పరిషత్ హై స్కూల్ కామవరపుకోట నందు శనివారం మరియు సోమవారం, మంగళవారం లలో జరుగును. జంగారెడ్డిగూడెం పరిధి ఐ సి డి ఎస్ సిడిపిఓ పి. బ్యూలా మేడం ఓ ప్రకటనలో తెలిపారు. ఈరోజు కార్యక్రమాన్ని పర్యవేక్షించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ముఖ్యంగా నూతన విద్యా విధానానికి అనుకూలంగా అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార సరఫరాతో పాటు నాణ్యమైన విద్యను బాలలకు అందించటమే జ్ఞాన జ్యోతి యొక్క ప్రధాన ఉద్దేశమని దీనిని అంగన్వాడి కార్యకర్తలు తమ సెంటర్లలో విజయవంతంగా అమలు చేయాల్సిందని కోరారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట రిసోర్స్ పర్సన్లు కె. గిరిబాబు, బి.కిషోర్, ఎ. భూషణ్ రాజు మరియు సూపర్వైజర్లు బి వి యల్ మంగాదేవి, కె. పద్మజ్యోతి పాల్గొన్నారు.

## మా గృహాలు చూపించండి....

మా పట్టాలు ఇప్పించండి గృహ నిర్మాణాలు చేపడతాం!

ప్రజాభూమి ప్రతినిధి వేలేరుపాడు.



పునరావాస కాలనీలో మా కోసం నిర్మించిన గృహాలను మాకు చూపించండి అని గృహాలు కోరుకున్న వారు, మా స్థలాలు మాకు చూపించండి గృహ నిర్మాణాలు చేపట్టుకుంటామని గృహాలు వద్దనుకున్నవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏది ఏమైనా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులను పడలేక సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు మానసికంగా సంసిద్ధులై ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 41 కాంటూర్ పరిధిలోని ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ పరిహారాలు, గృహ నష్టపరిహారాలు అందించడం జరిగింది. ఇక మిగిలింది పునరావాస కాలనీలో నిర్వాసితుల కోసం నిర్మించే గృహాలకు సంబంధించిన నెంబర్లు ఆ గృహాలను చూపించాల్సి ఉంది. అదేవిధంగా ప్రభుత్వం నిర్మించే గృహాలు వద్దని, కేవలం స్థలాలు ఇస్తే తామే గృహాలు నిర్మించుకుంటాము అనే వారి స్థలాలను, ఎవరివి వారికి చూపిస్తే గృహ నిర్మాణాలు ప్రారంభించుకుంటామని ఎవరి వాదనలో వారు ఉన్నారు. ఈ విషయంలో పాలకులు, ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టి నిర్వాసితుల కోరిక మేరకు గ్రామాలు వారీగా పునరావాస కాలనీలలో నిర్మించే గృహాలను ఎవరివి వారికి చూపించటం, స్థలాలు కావాలనుకునే వారికి స్థలాలను చూపించటం వంటి కార్యక్రమాలను త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పట్టాలు అందించడంలో జాప్యం ఎలా?:** నిర్వాసితుల కోసం పునరావాస ప్రాంతాలలో ప్రభుత్వం నిర్మించిన గృహాలు, స్థలాలకు సంబంధించిన పట్టాలను ఎవరివి వారికి అందించడంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ముంపు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? ఈ విషయంలో ఏడాది క్రితమే స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి పట్టాలు చేరాయని, వాటిని పంపిణీ చేయడంలో ఏ స్థాయి అధికారులు వద్ద జాప్యం జరిగిందనేది, ఇంతవరకు బహిర్గతం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మంజూరు అయిన పట్టాలను ఎందుకు పంచటం లేదన్నది విచారించి.తక్షణం ఎవరివి వారికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎమ్మార్పీఎస్ జీలుగుమిల్లి మండల అధ్యక్షుడిగా గంద్రాల చంటి

ప్రజా భూమి ప్రతినిధి,జీలుగుమిల్లి.



ఎమ్మార్పీఎస్ జీలుగుమిల్లి మండల అధ్యక్షుడిగా గంద్రాల చంటిని నియమించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లిలో మండల ఇన్‌చార్జి చాపల రాజేంద్రబాబు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కూచిపూడి సత్యం మాదిగ, జిల్లా నాయకులు కొత్తపల్లి మురళీకృష్ణ మాదిగ, రాష్ట్ర నాయకులు విషంపల్లి సిద్ధు మాదిగ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్‌ను మండలంలో మరింత బలోపేతం చేయడం, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాటాలు నిర్వహించడం వంటి పలు అంశాలపై వారు చర్చించారు. నూతన మండల అధ్యక్షుడు గంద్రాల చంటి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు. సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాచన్నగూడెం, ములగలంపల్లి, స్వర్ణవారిగూడెం, తాటాకులగూడెం, పాలచర్ల, దర్భగూడెం, కామయ్యపాలెం, అంకంపాలెం తదితర గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా పేరం దుర్గారావు యాదవ్

ప్రజాభూమి ఏలూరు.



అఖిల భారత యాదవ మహాసభ ఏలూరు జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎంపికైన దెందులూరు మండలం రామారావు గూడెం గ్రామానికి చెందిన పేరం దుర్గారావు యాదవ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం దెందులూరులో విద్య, వైద్యం, వ్యాపారం, భవన నిర్మాణ రంగాలతో పాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, కార్మికులు, మీడియా ప్రముఖులు పేరం దుర్గారావు యాదవ్‌ను పూలమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దుర్గారావు యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం సాధించడంతో పాటు బీసీల ఐక్యతకు కృషి చేస్తానన్నారు.యాదవులను విద్య, వైద్యం తదితర రంగాల్లో ముందుకు తీసుకెళ్లేలా అఖిల భారత యాదవ మహాసభ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతతో, నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం, ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఏలూరు టౌన్ అధ్యక్షుడు (ఐఎఫ్‌టీయూ) కాకర్ల శ్రీను పాల్గొని దుర్గారావు యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఆలోచన చేసి ముందుకు అడుగులు వెయ్యాలి.

జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.



జిల్లా పౌరసంబంధాధికారి కార్యాలయం శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగాజిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్ర నాథ్, జిల్లా డిపిఆర్వో సి.హెచ్.కె. దుర్గాప్రసాదు లింగం ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని, ప్రాంగణాన్ని కార్యాలయ సిబ్బంది చీపుర్లతో శుభ్రం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్, క్యారీ బ్యాగులను వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. తడి--పొడి వ్యర్థాలుగా వేసి ఇవ్వడమే ఒక మంచి అలవాటుగా చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను ప్రతి ఒక్కరూ నిర్వర్తించాలని ఆ ప్రకటనలో కోరారు.ఈ కార్యక్రమంలో ఏవియస్ సి.హెచ్.శ్రీనివాస నెహ్రూ, టైపిస్టు సౌరి ప్రసాదు, ఆర్ఏ టి.బాబురావు, సిబ్బంది వి.సధ్యకమల, వి.వి. రామారావులు పాల్గొన్నారు.

## జాగృతి పథకం 2025 అంశంపై అవగాహన సదస్సు.

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు.




ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏలూరు వారి ఆధ్వర్యంలో ప్యానల్ న్యాయవాదులు పి.వెంకటేశ్వర రావు, జి.వి భాస్కర్, స్థానిక వట్లూరులోని ఎస్సీ బాలుర వసతి గృహము నందు శనివారం "జాగృతి పథకం 2025" క్రింద సాధికార యువత బలమైన భారతదేశం అంశం పైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఈ పథకం కింద యువతకు న్యాయ అక్షరాస్యత, బాలల న్యాయము మరియు న్యాయ ప్రాప్తిని ప్రోత్సహించడం అంటే అంశాలుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో యువత తెలిసి తెలియక మాదకద్రవ్యాలకు లోను కావడం, అలానే ర్యాగింగు, మానవ ఆక్రమాలకు గురికావడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. యువత విద్యా ఆభ్యాసంతో పాటు న్యాయ చట్టాలు పైన అవగాహనను కలిగి ఉండటం ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని సూచించారు, దేశభవిష్యత్తు నేటియువత భవిష్యత్తుతో ముడిపడి ఉందని, కావున యువత నేటిసమాజం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రామారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ,తూర్పుగోదావరి,కోనసీమ 5
ఆదివారం 23,ఆగస్ట్ 2026

## కుటుంబ సామూహిక ఆత్మహత్య ఘటనలో నూకరాజు భార్య మీనా మృతదేహం లభ్యం

**ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం వద్ద గౌతమి గోదావరిలో గుర్తించిన పోలీసులు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పిఠాపురం పంచాయతీరాజ్ శాఖ ఏఈ తిల్లపూడి నూకరాజు కుటుంబ సామూహిక ఆత్మహత్య ఘటనలో మరో విషాద పరిణామం చోటుచేసుకుంది. నూకరాజు భార్య మీనా మృతదేహం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం సమీపంలోని గౌతమి గోదావరి నదిలో శనివారం పోలీసులు గుర్తించారు. ఘటన జరిగి సుమారు ఆరు రోజులు కావడంతో మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ నెల 16వ తేదీ ఆదివారం రాత్రి నూకరాజు తన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు కార్తికేయ రెడ్డితో కలిసి రాజమండ్రి రోడ్డు-రైలు వంతెనపై నుంచి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటన జరిగిన రోజే నూకరాజు మృతదేహం లభించగా, మనవడు కార్తికేయ రెడ్డి ఈదుకుంటూ మత్స్యకారుల సాయంతో ఒడ్డుకు చేరి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఇదిలా ఉండగా, నూకరాజు కుమార్తె సౌజన్య మృతదేహం గురువారం రావులపాలెం మండలం కొమరాజులంక సమీపంలో గౌతమి గోదావరిలో లభించగా, తాజాగా భార్య మీనా మృతదేహం కూడా లభించడంతో ఈ విషాద ఘటనలో ముగ్గురు కుటుంబ సభ్యుల మృతదేహాలు వెలికితీయగా, మనవడు మాత్రమే ప్రాణాలతో బయటపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



విఆర్ పురం మండల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారు అని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలనీ, శనివారం ఒక ప్రకటనలో స్తానిక ఎస్ఐ సాదిక్ కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారు అని సమాచారం, అదేవిధంగా భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం పరిసర ప్రాంతాల నుంచి పాత సామాన్లు కొనడానికి వస్తు చెత్త ఎరుకోడానికి వచ్చి, మీ గృహాల వద్ద తనిఖీలు చేసి, రాత్రి సమయంలో దొంగతనాలు చేయడానికి అవకాశం ఉంది, కాబట్టి అనుమానితులు గాని ఎవరైనా కొత్త వ్యక్తులు గాని వస్తే, వారి పట్ల నిఘా ఉంచాలని, వెంటనే పోలీసు వారికి తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు.

## యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ప్రత్యేక ఓటరు నమోదు డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాడపాలెం గ్రామంలో నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే నూతన ఓటర్లను కలిసి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా తమ వివరాలను ఒకసారి పరిశీలించుకుని, అవసరమైతే పేరు, చిరునామా, ఇతర వివరాల్లో సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఓటు హక్కు మన ప్రజాస్వామ్య బలం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడం ప్రతి పౌరుడి బాధ్యత" అని పేర్కొన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో యువత చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

## వికలాంగ పిల్లలను పరిశీలించిన టీడీపీ బృందం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



రంపచోడవరం శాసనసభ్యురాలు మరియు ఎస్టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశానుసారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, వాళ్ళ రంగారెడ్డి పర్యవేక్షణలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో ( ఇంచార్జ్ )విశ్వచైతన్య, రేఖపల్లి పీహెచ్సీ డాక్టర్ నీలోఫర్ ఆధ్వర్యంలో టీడీపీ బృందం మండలంలోని మంచానికి పరిమితమైన వికలాంగులను వారి వారి ఇంటివద్ద శనివారం పరిశీలించారు. అదేవిధంగా రేఖపల్లి పీహెచ్సీలో జ్వరంతో బాధపడుతున్న సున్నంవారిగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులను టీడీపీ బృందం పరామర్శించారు. ఈ కార్యక్రమం లో బొర్రా సర్వంచోహరావు, సూరిబాబు, భాను, ముత్యాలరావు, కణితి మధుబాబు, రేవు సింహాచలం అప్పాజీ, మోదుగు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా శాంతి ర్యాలీ

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో తాళ్లపూడి మండలం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి స్కూల్ కు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, తాళ్లపూడి మండల మానవతా సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. మాంటిస్సోరి స్కూల్ నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి శాంతి, మానవతా విలువల ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ అధ్యక్షులు తెలం పోశారావు, మండల చైర్మన్ జనార్ధ్, సెక్రటరీ తలారి రామ్మోహన్, ట్రెజరర్ హనుమంత మస్తారు, జాయింట్ సెక్రటరీ దుర్గాప్రసాద్, అభివృద్ధి కమిటీ కన్వీనర్ అంకె సురేష్, శాంతి ర్యాలీ కన్వీనర్ సాయిబాబా, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, విశిష్ట దాత సూర్యనారాయణతో పాటు ఈసీ సభ్యులు, మండల టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో శాంతి, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. యువత, విద్యార్థులు మానవతా విలువలను అలవర్చుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శాంతి ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన తాళ్లపూడి మానవతా సేవా సంస్థ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులను భాగస్వామ్యం చేసిన మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## విశాలాంధ్ర విలేఖరి గోవింద పై దాడిని ఖండిస్తున్నాం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



విజయనగరం జిల్లా భూసపాటిరేగ మండలానికి చెందిన విశాలాంధ్ర విలేఖరి పందిరిపల్లి గోవిందపై రియల్ ఎస్టేట్ మాఫియాకు చెందిన వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటనను విఆర్ పురం ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయుల బృందం తీవ్రంగా ఖండిస్తోంది. విశాలాంధ్ర విలేఖరి గోవింద పై దాడిని ఖండిస్తూ శనివారం పాత్రికేయుల బృందం స్థానిక ఎస్ఐ షేక్ సాదిక్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఏపీయూడబ్ల్యూజే పోలవరం జిల్లా ఉపాధ్యక్షుడు మసకపల్లి సత్తిబాబు మాట్లాడుతూ విలేఖరిగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, అక్రమ కార్యకలాపాలను ప్రశ్నిస్తున్న గోవిందపై దాడి చేయడం పాత్రికేయుల స్వేచ్ఛకు, భద్రతకు విఘాతం కలిగించే చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు (ప్రజాజ్యోతి), రమేష్ (సాక్షి), సుందరం (ఆంధ్రప్రభ) కృపారావు (ఈనాడు), విజయరాజు(ఆంధ్రా సింహం) తదితరులు పాల్గొన్నారు.

## వాడపాలెంలో రూ.36 లక్షల విలేజ్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన

**15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణం..**

**గ్రామీణ ప్రజలకు మరింత చేరువ కానున్న వైద్య సేవలు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కొత్తపేట నియోజకవర్గంలోని వాడపాలెంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామస్థులకు ప్రాథమిక ఆరోగ్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యల కోసం సైతం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తొలగించేందుకు ప్రభుత్వం గ్రామ స్థాయిలో ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేస్తోందని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య సలహాలు వంటి సేవలు సులభంగా అందుతాయని చెప్పారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్న ఆయన, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి..

**కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మన్ టి జోగారావు**

**ప్రజా భూమి ప్రతినిధి కూనవరం...**



ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె రెండవ రోజు కు చేరుకుంది సమ్మె నోటీస్ లో పేర్కొన్న తేదీ ప్రకారంగా ఉద్యోగులు ఈ రోజు సమ్మె నోటీస్ లను జిల్లా అధికారులకు, జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ కి అందజేయడం జరుగుతుంది, రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం అన్ని జిల్లాల్లో విజయవంతంగా నడుస్తున్నది ఈ సమ్మె నోటీస్ లను అందించే కార్యక్రమాన్ని ఆదివారం వరకు కొనసాగించి సోమవారం నుండి నల్ల బ్లాడ్జెస్ ధరించి ఉద్యోగులు డ్యూటీలకు హాజరు అవుతారని అని అన్నారు ఈ సమ్మె కార్యక్రమం ఆగస్టు 8వ తేదీ వరకు కొనసాగి అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే డ్యూటీ బైకట్ చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో చైర్మన్ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు పేర్కొన్నారు .కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ అయ్యేవరకు 100% గ్రాస్ సాలరీ ఇవ్వాలని,ఈ పి యాఫ్ సౌకర్యం కల్పించాలని,ముచువల్ రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ అవకాశం కల్పించాలి,కాంట్రాక్ట్ ఉద్యోగి డ్యూటీ చేస్తూ మరణిస్తే 50 లక్షలు ఎక్స్ గ్రాసియా ఇచ్చి, కుటుంబం లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి ఇలా ఇంకా కొన్ని రకాల న్యాయమైన డిమాండ్ లతో ఈ సమ్మె కార్యక్రమం చేస్తున్నామని తెలియజేశారు, దశాబ్దాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులు గా చేస్తూ వయస్సు పెరిగిపోతుందని అయిన రెగ్యులర్ చేయకపోవడం , ప్రభుత్వానికి ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోక పోవడం వలన మేము సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని తెలియజేశారు, మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు కాని మా సమస్యలను పరిస్కరించక పోవడం వలన తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సి వస్తుందని అన్నారు అందులో భాగంగానే జిల్లా డి యం హెచ్ ఓ ,డి సి హెచ్ ఎస్, పోలవరం జిల్లా లో గల ఏరియా హాస్పిటల్, జిల్లాలోని సి హెచ్ సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో కూడా సూపరింటెండెంట్ లకి, మెడికల్ ఆఫీసర్స్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిజేశారు అదే కార్యమాన్ని స్థానిక సి హెచ్ సి లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పి దేవి ప్రసన్న కుమారి(ల్యాబ్), వై అనసూర్య (స్టాఫ్ నర్సు), పి రాజమణి (స్టాఫ్), యం తులసి (స్టాఫ్), డి దిలీప్ (ఎక్స్ రే), తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు పెద్దేవం హైస్కూల్ విద్యార్థులు

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 27 వరకు తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "అమరావతి ఛాంపియన్‌షిప్" రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు పెద్దేవం హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. నాగేంద్రరావు తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని ఆయన వెల్లడించారు.ఖో-ఖో అండర్-17 బాలుర విభాగంలో డి. హేమంత్, ఎస్. అభిషేక్, టి. నాగేంద్ర, బాలికల విభాగంలో ఎస్. వైష్ణవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఆగస్టు 23న తిరుపతికి బయలుదేరనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గ్రామ పెద్దలు సాయిబాబా, కూటమి నాయకులు, మాజీ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు ప్రోత్సాహంగా రావూరుపాడు మాజీ ఎంపీటీసీ రేఖపల్లి ముత్యాలరావు దంపతులు రూ.12 వేల విలువైన 20 డ్రెస్సులను, కూటమి నాయకుడు కోడె శంకరం రూ.6 వేల విలువైన 10 డ్రెస్సులను బహూకరించినట్లు ప్రధానోపాధ్యాయులు నాగేంద్రరావు తెలిపారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ అవసరమైన సహకారం అందించిన దాతలకు, అభినందించిన గ్రామ పెద్దలకు, నాయకులకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## పరిశుభ్రమైన పాఠశాలలతోనే ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. పరిశుభ్రమైన పాఠశాలలు, గ్రామాలు, పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రా -- స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం తాళ్లపూడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో



నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామ పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరిశుభ్రత ఇంటి నుంచి, పాఠశాల నుంచి ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తమ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. "ఆరోగ్యకరమైన పాఠశాలలు -- ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ఆగస్టు 2026 నూూూూ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించడం, తడి--పొడి చెత్తను వేరు చేసి సరైన విధంగా పారవేయడం, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడం, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు."పరిశుభ్రమైన పాఠశాల -- ఆరోగ్యకరమైన విద్యార్థి -- స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతామణి, డివిజనల్ అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు, తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య,డిప్యూటీ ఎంపీడీవో వీరన్న, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉడత వీరేంద్ర, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు, మహిళలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నియామకాన్ని పునఃపరిశీలించాలని వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ ఇటీవల చేపట్టిన పదవుల నియామకంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ నాయకులు, కార్యకర్తలకు ఇష్టం లేని వ్యక్తికి రాష్ట్ర యువజన విభాగంలో పదవి ఇవ్వడం వల్ల పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్ర యువజన విభాగంలో పదవిలో ఉండగా, అదే నియోజకవర్గానికి చెందిన మరో వ్యక్తికి రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి పదవి ఇవ్వడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేసిన ఈ నియామకం వల్ల వివిధ సామాజిక వర్గాల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.ఈ పరిణామాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత నియామకాన్ని జిల్లా నాయకత్వం పునఃపరిశీలించాలని, నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను గౌరవించాలని వారు కోరారు.ఈ మేరకు మేణ్ణి సోమరాజు (చిట్టియ్య) -- తాళ్లపూడి మండల రైతు విభాగం అధ్యక్షుడు, మేణ్ణి గణేష్ -- పార్టీ గ్రామ అధ్యక్షుడు, మేణ్ణి సతీష్ కుమార్ (చిన్న) -- తాళ్లపూడి మండల బూత్ కన్వీనర్, మేణ్ణి శేషగిరి -- తాళ్లపూడి మండల యువజన అధ్యక్షుడు, షేక్ రసూల్ -- తాళ్లపూడి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు, అయినపర్తి రత్నబాబు -- జిల్లా కార్యకలాపాల కార్యదర్శి, చల్లా వెంకట రాజారావు -- గ్రామ కార్యదర్శి, కొండపల్లి వెంకటేశ్వరరావు -- గ్రామ సంయుక్త కార్యదర్శి తదితరులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, నియామకాన్ని పునఃపరిశీలించాలని కోరారు.

## కేజీబీవీ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మండల కేంద్రం రేకపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు క్రీడల్లో ప్రతిభ చాటుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హాకి మంత్రికుడు జయంతి పర్యవేక్షణలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పూసం నాగ వెంకట త్రివేణి, కుంజ జానకి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న పూసం నాగ వెంకట త్రివేణి అండర్--17 విభాగం లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించి అమరావతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. అలాగే ఇంటర్ సెకండియర్ విద్యార్థిని కుంజ జానకి అండర్--23 విభాగం హైజంప్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థినుల ప్రతిభను ప్రిన్సిపాల్ పి. వెంకమ్మ, పీఈటీ కృష్ణవేణి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయంతో కళాశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## కూటూరు పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెల్లం తమ్మయ్య**

**ప్రజా భూమి ప్రతినిధి కూనవరం..**



కూటూరు పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పశు వైద్య డాక్టర్ పోస్టుతో పాటు జేఎల్ఓ, కాంపౌండర్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. గిరిజనుల పశువులకు అందాల్సిన పశువైద్య సేవల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని కోరింది.కూటూరు గ్రామంలో గిరిజన సంఘం జనరల్ బాడీ సమావేశం సోడే శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పశువైద్య సేవలపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో కూటూరు పశువైద్యశాలను చూస్తే అర్థమవుతుందని విమర్శించారు.ఇటీవల వచ్చిన వరదల కారణంగా పశువులు మురిగిపోయిన గడ్డి తినడంతో అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నాయని, కడుపు ఉబ్బడం వంటి సమస్యలతో పశువులు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పశువైద్యాధికారి కనీసం పర్యవేక్షణ చేయకపోవడం బాధాకరమన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారని తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా కూనవరంలో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ డాక్టర్ కూటూరు పశువైద్యశాలలో ఒక్కరోజు కూడా విధులకు హాజరుకాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తమ్మయ్య తెలిపారు. జేఎల్ఓ, కాంపౌండర్ వంటి కింది స్థాయి సిబ్బంది కూడా లేకపోవడంతో కేవలం ఒక స్లీపర్ (అటెండర్)ను మాత్రమే నియమించి అధికారులు, ప్రభుత్వం చేతులు దులుపుకున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కూటూరు పశువైద్యశాల డాక్టర్ ను, జేఎల్ఓ, కాంపౌండర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పశువులకు సకాలంలో వైద్యం అందేలా శాశ్వత సిబ్బందిని నియమించాలని కోరారుఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బాబు బోరయ్య పాయం సీతారామయ్య మేకల నాగేశ్వరావు కన్నయ్య వినోద్ శేఖర్ కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసులు గెలిచే విధంగా పనిచేస్తా..

**పాలకొల్లు అభివృద్ధియే నా అజెండా-మంత్రి నిమ్మల**

**ఆసుపత్రి అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత గొడ్డలి పార్టీ నాయకులకు లేదు**

**పాలకొల్లు పట్టణంలో రూ 7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.**

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గంను అభివృద్ధిలో, ఆదర్శంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ఈ రెండేళ్లు సెలవు ఆదివారం అని లేకుండా రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు వరుసగా గెలవడంతోపాటు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా 70 వేల మెజార్టీ ఇవ్వడంతో నాలో బాధ్యత, మరింత అభివృద్ధి చేయాలనే పట్టుదల పెరిగిందన్నారు. పాలకొల్లు పట్టణంలో 7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సంబంధించి బ్రాడీపేట లో రూ 50 లక్షలతో తూర్పు కాపుల కళ్యాణ మండపం, రూ 57 లక్షలతో ఏ ఎస్ ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల వెయిటింగ్ హాలు భవనం, ప్రహరీ గోడ, రూ 147 లక్షలతో డిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అదనపు తరగతుల భవనం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రూ 35 లక్షలతో సులభ టాయిలెట్ల కాంప్లెక్స్, రూ రెండు కోట్లతో టిడ్కో గృహాల వద్ద నరసాపురం ప్రధానకాలపై వంతెన, బస్సు షెల్టర్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 167 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనాలను కూటమి నాయకులతో కలిసి ఆయన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందేలా ఆరోగ్యకరంగా, సుందరీకరణగా అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగా ఈ రెండేళ్లలో సుమారు 9 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా కోటి రూపాయలతో డయాలసిస్ ఏర్పాటు చేయడంతో పాటు సుందరీ కరణ, సిమెంట్ రోడ్డు, ఆయుష్ భవనం, డ్రైన్ నిర్మాణం, అధునాతన వైద్య పరికరాలు వంటి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల్లో భాగంగా అధ్వానంగా మురికి కూపంగా ఉన్న ఖాళీ స్థల కూడికలకు సంబంధించి 60 ట్రాక్టర్ల వరకు డంపింగ్ యార్డ్ లో చెత్తను వేసిన విషయం నా దృష్టికి రాగానే అధికారులు, ఏజెన్సీ పై మండిపడి వెంటనే తొలగించాలని ఆదేశించడంతోపాటు జరిగిన తప్పు ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు మంత్రి తెలిపారు. తాను సీజనల్, ఓటు కోసం పనిచేసే వ్యక్తిని కాదని నిరంతరం అభివృద్ధియే అజెండాగా పనిచేస్తుంటానని మంత్రి తెలిపారు.రాబోయే మూడేళ్లలోనూ ప్రజల కోసం , నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తానని ప్రజలు కూడా పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని, పనిచేయని పనికిమాలిన ప్రభుత్వాన్ని, నాయకుడికి తేడా గమనించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.

## వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే చేరని రేషన్ బియ్యం

### బియ్యం కోసం డీలర్ దుకాణాల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి-సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యం

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండల పరిధి అన్ని గ్రామాల్లో వృద్ధులు, వికలాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందించే విధానం అమలు ఉన్నప్పటికీ సివిల్ సప్లై అధికారులు రెవెన్యూ అధికారులు స్టోర్ డీలర్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదు నిమ్మకు నీరు ఎక్కినట్లు,వ్యవహరిస్తున్నారు క్షేత్రస్థాయిలో ఇంటి వద్దకి రేషన్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదనే ఆరోపణలు,వినిపిస్తున్నాయి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులు రేషన్ బియ్యం కోసం డీలర్ దుకాణాల వద్దకు రావాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వయసు మీదపడిన వారు, శారీరక వైకల్యంతో బాధపడుతున్న వారు రేషన్ బియ్యం కోసం బయటకు రావడం తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. కొందరు కుటుంబ సభ్యుల సహాయంతో రేషన్ దుకాణాలకు చేరుకోవాల్సి వస్తుండగా, మరికొందరు నడవలేని స్థితిలో ఇతరుల మీద ఆధారపడి వస్తోంది ఇబ్బందులు,పడుతున్నారని చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల ప్రకారం అర్హులైన వృద్ధులు, వికలాంగులకు రేషన్ బియ్యం సక్రమంగా ఇంటి వద్దకే అందేలా అధికారులు చౌక దుకాణాల స్టోర్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇంటి వద్ద రేషన్ అందుతున్నదా లేదా అన్నది తనిఖీ చేసి సమస్యను,పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

### - : ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాగ్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం అయ్యేనా

### పాఠశాల లో పిచ్చి మొక్కలతో నిండి ఉన్న ఆవరణ విద్యార్థులు తల్లిదండ్రుల ఆవేదన

ప్రజా భూమి శింగనమల



మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నీటి సమస్యతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు,పడుతున్నారని వాపోతున్నారు. పాఠశాల ఆవరణంలో ముళ్ల పొదలు, చెత్తాచెదారం పేరుకు పోవడంతో విషపూరితమైన పాములు వస్తున్నాయని అపరిశుభ్రంగా మారిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దోమలు, ఇతర కీటకాల బెడద పెరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో ఉన్న చేతిబోరు నిరుపయోగంగా ఉండటంతో నీటి సమస్య మరింత తీవ్రంగా మారిందని వారు పేర్కొంటున్నారు. చేతిబోరుకు మోటారు ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొస్తే విద్యార్థులకు తాగునీరు, ఇతర అవసరాలకు నీటి ఇబ్బందులు,తొలగుతాయని కోరుతున్నారు. పాఠశాల ఆవరణాన్ని వెంటనే శుభ్రం చేసి, నీటి సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులను విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా, పాఠశాలలోని సమస్యలను పరిశీలించేందుకు వచ్చే మీడియా ప్రతినిధులను లోపలికి,అనుమతించక పోవడంపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతోనే మీడియాను అనుమతించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు కేజీబీవీని స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలి

**-క్రీడా మైదానంలో బెంచీలు ఏర్పాటు**

**-రోటరీ క్లబ్ సేవలను అభినందించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎంజీఎం మైదానానికి వచ్చే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి మైదానంలో నూతనంగా బెంచీలను ఏర్పాటు చేయడం ద్వారా వృద్ధులు, వాకర్స్, క్రీడాకారులు, సందర్శకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. పట్టణంలోని ఎంజీఎం మైదానంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు బెంచీలను శనివారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, రోటరీ క్లబ్ ప్రతినిధులు ప్రారంభించారు. తాజా ఏర్పాటుతో మైదానంలో సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బెంచీల సంఖ్య 29కు చేరుకుంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం మౌలిక సౌకర్యాల కల్పనలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఎంజీఎం మైదానం పట్టణ ప్రజలకు ఎంతో ముఖ్యమైనదని, ఇక్కడికి వచ్చే వారికి అవసరమైన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ తరఫున కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైదానంలో బెంచీల ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కార్యక్రమానికి సహకరించిన మీడియా ప్రతినిధులకు, మున్సిపల్ సిబ్బందికి రోటరీ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కార్యదర్శి విజయ్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యం

### ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నదే లక్ష్యం - రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ ఇన్ చార్జీ డిజి, డైరెక్టర్ పి వెంకటరమణ






ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అత్యవసర సమయాల్లో అగ్నిమాపక శాఖ ద్వారా ప్రజల ప్రాణ రక్షణ ప్రథమ కర్తవ్యంగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ పి. వెంకటరమణ తెలిపారు. శనివారం ఉదయం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అనంతపురం ప్రధాన కేంద్రంలోని జిల్లా అగ్నిమాపక శాఖ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అలాగే జిల్లావ్యాప్తంగా శాఖ ద్వారా అందిస్తున్న సేవలుగురించి అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం పాత్రికేయ బృందంతో ప్రెస్ మీట్ నిర్వహించి అగ్నిమాపక శాఖ పని తీరుపై పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శాఖను అన్ని విధాల బలోపేతం చేయడానికి అవసరమైన మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క అగ్నిమాపక కేంద్రం సుమారు రూ .2. 25 కోట్ల వ్యయంతో 17 కొత్త అగ్నిమాపక కేంద్రాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఇప్పటికే 6 దాకా భవన నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మరో 36 అగ్నిమాపక కేంద్రాల ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తొలి దశలో సుమారు రూ .33 కోట్లతో 65 వాహనాలు రెండవ దశలో 58 వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అలాగే భవిష్యత్తు ప్రణాళికలు చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ. 252. 86 కోట్లతో అగ్నిమాపక శాఖను బలోపేతం చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో 25 అధునాతనఅగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా గ్రామీణ, అటవీ ప్రాంతాల కోసం వీటి సేవలు వినియోగించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిలోని ఉండవల్లి సీడ్ యాక్సెస్ రోడ్ వద్ద సుమారు రూ. 40 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 58 నూతన ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అగ్ని ప్రమాదంలో ప్రాణంతో పాటు ఆస్తిపరంగా కూడా నష్టం జరగకుండా నివారించేందుకు జాతీయ ప్రయోజనాలకు మరియు రక్షణకు ఉపయోగపడే పనిలో తమ శాఖ అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తించడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అగ్నిమాపక చర్యల్లో భాగంగా ఎంతో ప్రయోగాత్మకంగా అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే అగ్ని ప్రమాదాలు, ప్రకృతి సహజమైన సంఘటనలు భూకంపాలు, తుఫాను, ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులలో ఎక్కువగా ఫైర్ మరియు కిచెన్, ఎలక్ట్రికల్ ప్రమాద సంఘటనలు లాంటివి వచ్చినప్పుడు ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తదితర సమూహాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తమ శాఖ ద్వారా విస్తృతంగా అగ్ని ప్రమాదాల నివారణ రక్షణ చర్యలకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అనంతపురము జిల్లాకు అగ్నిమాపక సేవల సిబ్బందికి సంబంధించి వివిధ స్థాయిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలోని కళ్యాణ్ దుర్గంలో ని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో తాత్కాలికంగా నిర్వహించబడుతున్న ప్రాంతంలో అదనంగా నూతనంగా 60 సెంట్ల స్థలంలో ఫైర్ స్టేషన్ భవనం నిర్మాణం కోసం 16వ ఆర్థిక సంఘం కింద రూ 2.25 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అలాగే గుత్తి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో 0.50 ఎకరాల భూమిని గూటి ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సమకూర్చడం జరిగిందని, పూర్వ అనంతపురం జిల్లాలోని అగ్నిమాపక సేవల సిబ్బందికి పంపిణీ చేయడానికి ఆపిల్ ఇండస్ట్రీ సంస్థ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పిఎస్ఆర్ కార్యక్రమం కింద ?240 ప్రతినిధించే జాకెట్ల ను ప్రజల సేవార్థం అగ్నిమాపణ శాఖకు అందించడం జరిగిందన్నారు. అలాగే సాగర్ సిమెంట్స్ తాడిపత్రి సంస్థ ద్వారా 50 డెలివరీ హోసులు అదనంగా ఆర్జాస్ స్టీల్ మరియు అల్ట్రాటెక్ సిమెంట్స్ తాడిపత్రి సంస్థల నుండి సిఎస్ఆర్ కార్యక్రమం కింద 100 డెలివరీ హోసులు త్వరలో అందనున్నట్లు పేర్కొన్నారు. అస్ట్రో బేస్ స్పేస్ టెక్నాలజీస్ కళ్యాణ్ దుర్గం మరియు కేఎన్ఆర్ కాంట్రాక్టర్స్ సంస్థల ద్వారా సిఎస్సార్ కింద 50 మెటల్ సింగల్ కాట్లు మరియు పరుపులు అందించడం జరిగిందని అదనంగా ఎస్ఐఐఎంఎస్ అనంతపురం నుండి సిఎస్ఆర్ కార్యక్రమం కింద 50 మెటల్ సింగల్ కార్డులో మరియు పరుపులు త్వరలో అందరూ ఉన్నట్లు తెలిపారు. సింగనమల రాప్తాడు గుత్తి ప్రాంతాలలో నూతన ఫైర్ స్టేషన్ లో ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. అలాగే అగ్నిమాపక శాఖలో 35 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పాత వాహనాల స్థానాల్లో మార్పిడి చేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాహనాలను సమకూర్చామని తెలిపారు. డయల్ 112 నెంబర్ కు ఫైర్ పోలీసు అంబులెన్స్ సౌకర్యాలను అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. తద్వారా అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే చర్యలు తీసుకునేందుకు గ్రామ మండల స్థాయిలో విస్తృత సేవలు ఇతర ఏర్పాట్లు సులభతరం అవుతాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వనరులు కార్యకలాపాలు అవసరాలు మరియు ప్రగతి గురించి వివరిస్తూ అనంతపురం జిల్లా నందు ఫైర్ టెండర్లు 8 కాగా ప్రత్యేక వాహనాలు 7 ఇందులో 1 వాటర్ బౌజర్, 2 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, 2 మిస్ట్ జీపులు 02 మిస్ట్ బుల్లెట్లు, ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 49 అవగాహన కార్యక్రమాలు 192 మాక్ డ్రిల్స్ నిర్వహించినారనీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు భవనాలు, పరిశ్రమల్లో కూడా అగ్ని ప్రమాదాల నివారణ చర్యల అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, సుమారు 1000 కి పైగా ప్రైవేటు, ప్రభుత్వ వాహనాలను ఆర్టీసీ మరియు రోడ్డు ట్రాన్స్పోర్ట్ శాఖ ల అధికారుల సహకారాల తోతనిఖీ చేసి అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గతం కంటే మిన్నగా అగ్నిమాపక శాఖ ప్రజలకు చేరువగా సేవలందిస్తున్నదని ప్రాణ ఆస్తి నష్టాలను కాపాడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి పునస్కారాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డెమో ద్వారా అవగాహన కల్పించి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఉద్యోగులకు మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటిగానికాల్వలో క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణకి శ్రీకారం..

### - : ప్రయోగాత్మకంగా క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం రూరల్ మండలంలోని కాటిగానికాల్వ గ్రామంలో క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం "ఆరోగ్యవంతమైన పాఠశాలలు - ఆరోగ్యవంతమైన ఆంధ్ర" థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో ప్రతి ఇంట్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేపట్టగా, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలు, మహిళలు, ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి చెత్త సేకరణలో ఇబ్బందులను, గ్రామంలో ఉన్న ఇళ్లకు చెత్త తీసుకోవడానికి ఎంత సేపు పడుతుంది, రోజువారి చెత్త సేకరణ, క్యూఆర్ కోడ్ ద్వారా చెత్త సేకరణలో మార్పులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో వస్తువులన్నీ ఉన్నాయా ఆరా తీసి, అక్కడే ఏర్పాటు చేసిన రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను పరిశీలించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. తదనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి అంగన్వాడీ కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించగా, అక్కడ మానవహారం ఏర్పాటు చేసి అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు నూతనంగా కోడ్ స్కాన్ ఆధారిత చెత్త సేకరణ విధానాన్ని ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్) ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రతను నిరంతరం కొనసాగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రజలు మరియు క్లాప్ మిత్రులు/సిబ్బంది ఇద్దరూ కలిసి భాగస్వామ్యంతో పనిచేసినప్పుడే గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యం సాధ్యమవుతుందన్నారు. కర్ణాటకలోని బెంగళూరు సమీపంలోని ఒక చిన్న గ్రామంలో ప్రతి ఇంటికి ఞ= కోడ్ ఏర్పాటు చేసి, చెత్త సేకరణ పర్యవేక్షిస్తున్న విధానాన్ని తెలుసుకుని, అక్కడికి వెళ్లి పరిశీలించిన తర్వాత ఈ నమూనాను ఇక్కడ పైలట్ ప్రాజెక్ట్‌గా స్వీకరించడం జరిగిందన్నారు. "సిబ్బంది సరిగా రావడం లేదు" అని ప్రజలు, "ప్రజలు చెత్త ఇవ్వడం లేదు" అని సిబ్బంది చెప్పే పరస్పర ఫిర్యాదులకు చెక్ పెట్టడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. 6 రూపాయల అతి తక్కువ వ్యయంతో ప్రతి ఇంటికి కోడ్ కేటాయించబడుతుం దన్నారు. సిబ్బంది ప్రతి ఇంటికీ వచ్చి స్కాన్ చేయడం ద్వారా వారు వచ్చినట్లు, అలాగే ప్రజల నుండి చెత్త సేకరించినట్లు ఆన్‌లైన్ డేటా మరియు ఫోటో ఆధారాలతో పక్కాగా నమోదు అవుతుందన్నారు. సమయభావన లేదా ఇతర కారణాల వల్ల చెత్త ఇవ్వలేకపోతున్న వారిలో మార్పు తెచ్చేందుకు ఐఈసి ప్రచార కార్యక్రమాలు మరియు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. నిరంతర పర్యవేక్షణ చేసి గ్రామసభలు, క్షేత్రస్థాయి వివరాల ఆధారంగా పారిశుధ్య లోపాలను గుర్తించి ఎప్పటికప్పుడు సరిదిద్దుతామన్నారు. ప్రత్యేక పర్యవేక్షణ విధానాలపై మాత్రమే ఆధారపడకుండా, నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న క్రమబద్ధమైన పర్యవేక్షణ వ్యవస్థల ద్వారానే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, గ్రామస్తులకు పిలుపునిచ్చారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అధికారులతోపాటు ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. గ్రామ ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను స్వయంగా తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకున్నప్పుడే స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక పంచాయతీని ఎంపిక చేసి క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణ కోసం ప్రణాళికలను రూపొందించాలని డీపీఓని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ ఇంటింటికి క్యూఆర్ కోడ్ ఉపయోగించి చెత్తను సేకరించడం చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిశుభ్రత బాగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజు నాయుడు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికీ ఒక క్యూఆర్ కోడ్ కేటాయించబడుతుందని, క్లాప్ మిత్రలు చెత్త సేకరణ సమయంలో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తారని, ప్రజలు తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా ఇస్తున్నారా లేదా అనేది ఈ యాప్/సిస్టమ్ ద్వారా నమోదు చేయబడుతుందన్నారు.? తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇస్తే ఒక రకమైన ఆప్షన్, ?రెండూ కలిపి ఇస్తే మరొక రకమైన ఆప్షన్,? అసలు చెత్త ఇవ్వకపోతే (ఇల్లు లాక్ చేసి ఉన్నా లేదా వేరే ఊరు వెళ్లినా) దానికి తగిన ఆప్షన్ స్కాన్ ద్వారా నమోదవుతుందన్నారు. ఈ విధానం ద్వారా గ్రామంలో ఏ కుటుంబాలు చెత్తను సక్రమంగా ఇస్తున్నాయి, ఎక్కడ అవగాహన లోపించింది అనే సమాచారం వారానికోసారి స్పష్టంగా తెలుస్తుందని, చెత్త సరిగా వేరు చేయని వారికి మళ్లీ అవగాహన కల్పిస్తామన్నారు. కర్ణాటకలోని విజయవంతమైన నమూనాను పరిశీలించి, జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామంలో దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైన తర్వాత, జిల్లాలోని అన్ని గ్రామాలు మరియు చిన్న చిన్న గ్రామ పంచాయతీల్లోనూ ఈఞ= కోడ్ విధానాన్ని విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం ఎన్జీవో ఆధ్వర్యంలో బట్టసంచులను, డస్ట్ బిన్లను గ్రామస్తులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిడిఓ శకుంతల, తహసిల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీడీవో దివాకర్, సాస డిసి సౌజన్య, డిప్యూటీ ఎంపీడీవో వెంకట్ నాయుడు, ఎన్జీఓ అనిల్ కుమార్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సివిల్ కేస్, క్రిమినల్ కేసులకువేరు వేరు కోర్టులు, మౌలిక వసతులు కల్పించి త్వరగా కేసులు పరిష్కరించాలి

### భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి.

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రంలో శిశీగనమల నియోజకవర్గం కోకాన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో భారతదేశంలో ఉన్నటువంటి క్రిమినల్ కేసైనా, సివిల్ కేసైనా తొందరగా పరిష్కారం చేసేందుకు సివిల్ కేసు కు వేరేకోర్టులు, క్రిమినల్ కేసులకు సపరేట్ కోర్టులు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఉన్నాయి వాటిలో కొన్ని కేసులు పరిష్కారం అవుతున్నాయి, ప్రభుత్వం నేరుగా కోర్టులకు సూచనలు ఇవ్వకూడదు కాబట్టి వాటికి మౌలిక వసతులు, మరియు వాటికి సరిపడా న్యాయమూర్తుల నియామకం, న్యాయమూర్తులు తగిన సమయం కేటాయించేలా తగిన సూచనలు, దేశ ప్రభుత్వం తరఫున మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ప్రత్యేక చొరవ చూపి దేశంలో ఉన్నటువంటి ప్రజల కష్టాలను తీర్చాలని కోరడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్, శ్రీనాథ్ యాదవ్, మధుసూధన్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, రామనాథ రెడ్డి, రామ శేఖర్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసిలు డుమ్మా

### -మండలంలో సమస్యలు పరిష్కారం అయ్యేనా

ప్రజా భూమి శింగనమల



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం అధికారుల, ప్రజాప్రతినిధుల గైర్హాజరుతో నామమాత్రంగా సాగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశానికి ఎంపీడీవో భాస్కర్ 11.45 గంటలకు హాజరయ్యారు. అప్పటికే కొంతమంది ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరుకాకుండానే వెనుదిరిగారు. ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైనప్పటికీ పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు.. కోరం పూర్తిస్థాయిలో లేకపోయినా సమావేశం నిర్వహించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, అధికారుల పనితీరుపై చర్చించాల్సిన సమావేశం ఇలా మొక్కుబడిగా నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోవడం, కీలక అధికారులు గైర్హాజరు కావడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి సర్వసభ్య సమావేశాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు" అంటూ కొందరు వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాల్సిన సమావేశాన్ని నామమాత్రంగా ముగించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# గండికోట పర్యాటక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణకు టెండర్లు...! - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి ప్రతినిధి,కడప: గండికోట పర్యాటక ప్రాంతంలో పారిశుద్ధ్యం, సెప్టేజ్ సరఫరా, నిర్వహణ పనులను చేపట్టేందుకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గండికోట పర్యాటక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ, సెప్టేజ్ సరఫరా, సంబంధిత నిర్వహణ పనులకు మొత్తం అంచనా విలువను రూ.8,40,000గా నిర్ణయించారు. టెండర్‌లో పాల్గొనే వారు రూ.50,000 ప్రాసెసింగ్ ఫీజును ఆన్‌లైన్ డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అలాగే లిరూ.5,00,000 ధరావతు సొమ్ము (ఈఎండీ)లిను బ్యాంకు గ్యారంటీ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. టెండర్ ప్రక్రియను రెండు కవర్ల విధానంలో నిర్వహించనున్నారు. ఇందులో సాంకేతిక బిడ్డు, ఆర్థిక బిడ్డులను వేర్వేరుగా సమర్పించాల్సి ఉంటుంది. టెండర్ పత్రాలను 2026 ఆగస్టు 21 నుంచి ఆగస్టు 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. పూర్తి చేసిన టెండర్ పత్రాలను జిల్లా పర్యాటక శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో వేయాలని అధికారులు సూచించారు. టెండర్‌కు సంబంధించిన పత్రాలు, ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ధరావతు సొమ్ము, సంబంధిత చెల్లింపుల కోసం పేరుతో ట్రెజరీ బ్రాంచ్, కడపలో ఉన్న ఖాతా వివరాలను అధికారులు వెల్లడించారు. ఖాతా సంఖ్య 433809 93050, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ 0011122గా పేర్కొన్నారు.గండికోట పర్యాటక ప్రాంతంలో చేపట్టే పారిశుద్ధ్య, వ్యర్థాల నిర్వహణ పనులను స్వచ్ఛ భారత్ మిషన్-2.0 మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి. అలాగే ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2016ను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. పర్యాటక ప్రాంతంలో పరిశుభ్రతను కాపాడుతూ సెప్టేజ్, వ్యర్థాల నిర్వహణ పనులను సమర్థవంతంగా చేపట్టాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. టెండర్ ప్రక్రియలో వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి టెండర్‌ను ఆమోదించే లేదా తిరస్కరించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనలు, అవసరమైన పత్రాల సమాచారాన్ని కడప జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని తెలిపారు.ఆసక్తి ఉన్న సంస్థలు, కాంట్రాక్టర్లు మరిన్ని వివరాల కోసం జిల్లా పర్యాటక శాఖ అధికారి కార్యాలయం, 'డి' బ్లాక్, నూతన కలెక్టరేట్, రిమ్స్ రోడ్, కడపలో సంప్రదించవచ్చు. ఫోన్: 6309942030, ఈమెయిల్: ద్వారా కూడా వివరాలు తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

## సినిమా థియేటర్లలో ఎస్ఐఆర్--2026పై అవగాహన కల్పించాలి...!

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాపై అర్హులైన పౌరులు తమ అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నిర్ణీత గడువులోగా దాఖలు చేసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ మేరకు సినిమా థియేటర్లలో ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఓటరు అవగాహనకు సంబంధించిన వీడియోలు, ప్రచార చిత్రాలను ఈ నెల 30వ తేదీ వరకు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమీషన్.. రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థను కోరినట్లు తెలిపారు. ఆ మేరకు జిల్లాలో ఇప్పటికే సమాచార, రెవెన్యూ అధికారుల ద్వారా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించామన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అర్హులైన వారు తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిర్ణీత విధానంలో దాఖలు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ అవగాహన ప్రచార వీడియోలను ఆగస్టు 30, 2026 వరకు సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని కోరినట్లు కలెక్టర్ పేర్కొన్నారు

## మృతిచెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా

### కార్యకర్తల కుటుంబాలకు టిడిపి అండగా వుంటుంది: జగన్మోహన్ రాజు



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రమాదవశాత్తు టీడీపీ కార్యకర్తలు మృతి చెందినా, వారి కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తుందని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. మండలంలోని ఎస్. రాజంపేట ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ మహిళా కార్యకర్త భవనాసి మరియమ్మ జనవరి 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో శనివారం ఆమె కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల బీమా మొత్తానికి సంబంధించిన పత్రాలను జగన్మోహన్‌రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి దేశంలో మరే పార్టీ చేయని విధంగా టీడీపీ కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పార్ల సంజీవరాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాజానాయుడు, యువనేత తుర్ర ప్రతాప్‌నాయుడు, పార్ల శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవితేజ, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు భవనాసి మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల కడుపు కొడుతున్న కూటమి ప్రభుత్వం

### బీసీలను మోసం చేస్తున్నారు - వైకాపా చేనేత నాయకులు ధ్వజం




ప్రజాభూమి, సింహాద్రిపురం

చేనేత కార్మికుల కడుపు కొడుతూ బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వైకాపా చేనేత నాయకులు ధ్వజమెత్తారు. శనివారం సింహాద్రిపురం వైకాపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య,జిల్లా కార్యదర్శి కోరుముట్ల శ్రీనివాసులు, సింహాద్రిపురం కార్యదర్శి రంగనాయకులు, వేంపల్లి మండల అధ్యక్షుడు దండే శ్రీనివాసులు మాట్లాడారు.సింహాద్రిపురం మండలంలో 145 మగ్గాలు ఉంటే వైసీపీ హయాంలో 145 మందికీ నేతన్న నేస్తంకింద రూ.24 వేలు ఇచ్చారని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేవలం 35 మందికి మాత్రమే నేతన్న సేవ ఇచ్చిందని ఆరోపించారు.కొండాపురం మండలం తిమ్మాపురంలో 17 మందికి 6 మందినే అర్హులుగా గుర్తించినా ఇప్పటివరకు పథకం అమలు కాలేదన్నారు. వేంపల్లిలో 40 మందికి 7 మందికే, మదనపల్లిలో 7000 మందికి 3000 మందికే, ధర్మవరంలో 14 వేలకు 10 వేలకు మాత్రమే పథకం ఇచ్చారన్నారు.ధర్మవరంలో చేనేతలు కాని వారికి, టీడీపీ వారికి సచివాలయ సిబ్బంది సహకారంతో నీకు సగం నాకు సగం చందంగా పథకాన్ని పంచారని ఆరోపించారు. వైసీపీ హయాంలో పార్టీలకు అతీతంగా 90 వేల మంది చేనేతలకు లబ్ధి చేకూరిందన్నారు.తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను కూటమి ప్రభుత్వం అరకొరగా అమలు చేస్తోందని విమర్శించారు. అర్హులైన చేనేతలను గుర్తించి పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

## గండి క్షేత్రంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

### - క్యూలైన్ల క్రమబద్ధీకరణ.. వృద్ధులు, వికలాంగులకు సహాయం



ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్కే వ్యాలీ ఎన్ఎస్ఎస్ యూనిట్లు 14, 8, 13కు చెందిన విద్యార్థులు శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. జి. తిరుపతి రెడ్డి, ఎన్. సత్యానంద ఆధ్వర్యంలో విద్యార్థులు భక్తులకు సేవలందించారు. శ్రావణమాసం రెండో శనివారం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. దర్శనానికి వచ్చే వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయడంతోపాటు ప్రసాదం పంపిణీ, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో సేవాభావం, సామాజిక బాధ్యత, స్ఫూర్తి పెరుగుతాయని ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్ పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయమని ఆలయ ఈవో, సహాయ కమిషనర్ విశ్వనాథ్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలిపారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను కలిసిన బీసీ నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

కడపలో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ జిల్లా కమిటీ సమావేశానికి పులివెందులకు చెందిన బీసీ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, చెన్నూరు కార్తీక్, కనక, నవీన్, రమేష్, సుదర్శన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను కలిసి దుష్ శాలువాలతో పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ బీసీలకు మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తా అని చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. వెంటనే చెప్పిన పథకాన్ని అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా స్పోర్ట్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాచవీటి మారన్న



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని వీరన్నగట్టుపల్లె గ్రామానికి చెందిన రాచవీటి మారన్న కడప జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, రాయలసీమ యోగా స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి లు తెలిపారు. మారన్న ఎంపికపై జిల్లా అధ్యక్షుడు మారం శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి తేజ, జాయింట్ సెక్రటరీ షఫీ, ఈసీ సభ్యులు శ్రీరాములు రెడ్డి, రాజు అభినందనలు తెలిపారు. రాచవీటి మారన్న గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో 34 ఏళ్లపాటు ఉద్యోగిగా సేవలందించి, ఇటీవల జూనియర్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ పొందారు. ఆయన జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల యోగా గురువులు, క్రీడాకారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులకు నిత్యవసరాల వితరణ

### విభిన్న ప్రతిభావంతులు భావితరాలకు స్ఫూర్తి ప్రదాతలు.

### ప్రముఖ వ్యాపారవేత్త కడియాల లక్ష్మీనారాయణ



ప్రజాభూమి,పులివెందుల

స్వర్గీయ కడియాల దూలం సుబ్బరాయుడు 9వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త కడియాల లక్ష్మీనారాయణ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు కడియాల బ్రదర్స్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. తదనంతరం దివ్యాంగులు, కడియాల యువసేన సభ్యులు లక్ష్మీనారాయణను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కడియాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవా కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, కడియాల కుటుంబసభ్యులు లక్ష్మీనారాయణ, జనార్దన్, వరుణ్, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఖాదర్ బాషా, కడియాల యూత్ అసోసియేషన్ సభ్యులు పాలగిరి ప్రదీప్, దేవా, నాగేంద్ర, బాబ్జి, గౌస్, దివ్యాంగుల కుట్టు శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### - చిరంజీవి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో చిరంజీవి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ.. చిరంజీవి సినీ రంగంలోనే కాకుండా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. సినిమా, సేవా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. రక్తదానం, నేత్రదాన కేంద్రాల ఏర్పాటుతో పాటు కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ సిలిండర్లు అందించి ఎంతోమందికి అండగా నిలిచారని కొనియాడారు. చిరంజీవి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నందిపల్లి మాజీ సర్పంచ్ వీరలింగేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, గంగులయ్య, రామచంద్ర, నారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాధవరం-1లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం..

### వైద్య శిబిరాన్ని సందర్శించిన టిడిపి ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు





ప్రజాభూమి, సిద్ధవటం: ఆయుష్ వైద్యంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. మండలంలోని మాధవరం-1 గ్రామంలో శాంతి హెల్త్ కేర్ ప్రైవేట్ క్లినిక్‌లో శనివారం నిర్వహించిన ఉచిత ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పలువురు గ్రామస్థులు హాజరై దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించారు. అనంతరం వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఆయుర్వేదం, యునాని, యోగా, సిద్ధ, నేచురోపతి, హోమియోపతి వంటి ఆయుష్ వైద్య విధానాలు ఆరోగ్య పరిరక్షణలో కీలకమన్నారు. ఆయుష్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కరోనా సమయంలో సాంప్రదాయ వైద్య విధానాలను ఆశ్రయించిన పలువురు ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ ఆయుష్ వైద్యం అందుబాటులో ఉండేలా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, టీడీపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, ఎన్నారై చంద్ర, వైద్యులు డాక్టర్ భవనాసి లక్ష్మీనారాయణ, షాహిద్వీన్, కమల్ బి, రాజారాం, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత బోధనలు జీవితానికి మార్గదర్శకం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని శ్రీ నలంద స్కూల్లో శనివారం విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత పఠనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర హాజరై భగవద్గీత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భగవద్గీతలోని బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, ఏకాగ్రత, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. శ్రీకృష్ణుడివఅఒ సందేశాలను అర్థం చేసుకుని ఆచరించడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. చదువుతో పాటు ఆధ్యాత్మిక, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



ప్రజాభూమి, సిద్ధవటం: పచ్చదనం పెంపుతో పాటు కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం సిద్ధవటం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పోలీసులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు సహకరించాలని కోరారు. కొండ ప్రాంతాల్లోని చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లను నరికివేయడం నేరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు బాధ్యతగా మొక్కలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పుల్లారెడ్డి, రామ్‌కుమార్, మల్లికార్జునరావు, శ్రీకాంత్, మల్లికార్జున తదితర స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ

### - శ్రావణమాసం రెండో శనివారం భక్తుల సందడి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పాపాఘ్ని నదీతీరాన ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ చేశారు. దేవస్థానం ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా కడప జిల్లాతోపాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ వృషభాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారని దేవస్థానం చైర్మన్ పీవీ రమణ తెలిపారు. భక్తుల కోసం వేంపల్లికి చెందిన బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, ఆయన ధర్మపత్ని సూర్యరేఖ దంపతుల ఆధ్వర్యంలో శనివారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం దాతలను సత్కరించారు. దేవస్థానంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పీవీ రమణ తెలిపారు. ఆసక్తి ఉన్న దాతలు దేవస్థానం కార్యాలయాన్ని సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అన్నప్రసాద వితరణ చేసే దాతలకు వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరిస్తామని చైర్మన్ పీవీ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, ఆలయ పాలకమండలి సభ్యుడు సునీల్ కుమార్, ప్రసాద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అద్దెకు ఖాళీ షాపు రూములకు బహిరంగ వేలం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న షాపు రూములకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ తనుజ తెలిపారు.మూడు సంవత్సరాల కాలానికి నెలవారీ అద్దె పద్ధతిపై షాపులను కేటాయిస్తామన్నారు. ఈ నెల 27న గురువారం సాయంత్రం 4 గంటలకు కమిషనర్ ఆధ్వర్యంలో వేలం జరుగుతుందని వెల్లడించారు.వేలంలో పాల్గొనదలచిన వారు 27న మధ్యాహ్నం 12 గంటల్లోపు దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. రూ.100 చెల్లించి మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు పొందాలని తెలిపారు. ఖాళీ షాపు రూముల వివరాలు, నియమ నిబంధనల కోసం సంబంధిత వార్డు సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలను, కార్యాలయ పనివేళల్లో నోటీసు బోర్డు, రెవెన్యూ విభాగంలోలి సంప్రదించాలని కోరారు.

ప్రజాభూమి



## శ్రీ వకుళమాత అమ్మవారికి గుండాల గోపీనాథ్ రెడ్డి పట్టు వస్త్రాల సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి రూరల్

తిరుపతి శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా తిరుపతి రూరల్ మండలం లోని శ్రీ వకుళమాత అమ్మవారికి సీనియర్ బీజేపీ నాయకుడు గుండాల గోపీనాథ్ రెడ్డి పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి నియోజకవర్గ బీజేపీ నేత మేడసాని పురుషోత్తమ నాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం తొలి శనివారం కావడంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మేడసాని పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ, శ్రావణమాసం అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడం విశిష్టమని తెలిపారు. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రావణ సహకార డిపాజిట్ స్కీమ్..!

### అధిక వడ్డీ పరిమిత కాల వ్యవధి..

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి:

ది చిత్తూర్ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, చిత్తూరు డిసిసి బ్యాంక్ నందు శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని శ్రావణ సహకార డిపాజిట్ స్కీమ్ ప్రవేశపెట్టినట్లు చంద్రగిరి బ్రాంచ్ మేనేజర్ కె.ఆర్.ఉషా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వడ్డీ పరిమిత కాల వ్యవధితో కీలక పథకమును ప్రవేశపెట్టి నట్లు ఆమె తెలిపారు. ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 30 వరకు తమ ఖాతాలు తెరుచుకుని మీరు ఎంచుకున్న మొత్తాన్ని 456 రోజులు కాల పరిమితితో డిపాజిట్ చేసుకోవాలని తెలిపారు. ఇందులో 60 సంవత్సరాలలోపు ఖాతాదారులకు 7.60 శాతం. 79 సంవత్సరాలు లోపు సీనియర్ సిటిజనులకు 8.20 శాతం. 80 సంవత్సరాలు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్స్ కు8.30 శాతం వడ్డీ చెల్లించబడుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు బ్యాంకు పని వేళల్లో ఫీల్డ్ ఆఫీసర్ ( సూపర్వైజర్) ఏ. సాయి ప్రదీప్ ను సంప్రదించాలని కోరారు.

## దశరథ రామిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు దశరథ రామి రెడ్డి గత కొంతకాలంగా ఆరోగ్యం పరంగా సమస్యలు ఎదురయ్యాయి ఇటీవల డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చారు ఇందులో భాగంగా ఈరోజు మన శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు తొట్టంబేడు మండల ఇంఛార్జి ఉన్నాం వాసుదేవ నాయుడు వారి నివాసానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల సీనియర్ నాయకులు కన్నలి భాస్కర్ రెడ్డి, మల్లికమ్మ, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ డా.కొగిల సుబ్రహ్మణ్యం, చైతన్య రెడ్డి, సునీల్ రెడ్డి, లక్ష్మయ్య, వినీత్, యస్వంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**ఇళ్ల స్థలాల మంజూరుతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి**
**ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో సర్వేపల్లి శాసనసభ్యులు**
**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ప్రజాస్వామ్యంలో శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలున్నా మీడియా పాత్ర కీలకమైనది ఫోర్త్ ఎస్టేట్ గా వాస్తవాలను ప్రజల ముందు ఉంచే బాధ్యత జర్నలిస్టులదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన సాగించినా, అధికారులు నిర్ణయాలు తీసుకున్నా ప్రజల్లోకి తీసుకెళ్లే వారధులు జర్నలిస్టులే సమాచార శాఖ మంత్రిగా వ్యవహరించిన నాకు జర్నలిస్టులతో మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉంది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ఎప్పుడూ ముందుంటాం సర్వేపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టులకు మండలాల వారీగా ఇళ్ల స్థలాలు అందజేస్తున్నాం ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందజేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది..నేను కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను జిల్లాలోనూ ఇప్పటి వరకు ప్లాట్లు పొందని వారికి న్యాయం చేసేలా కృషి చేస్తాం జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది .16 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్లు ఇస్తున్నారని ఇప్పుడే చెప్పారు.. మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతున్నారు జర్నలిస్టులు తమకు ఉన్న తెలివితేటలతో సొంతంగా వ్యాపారాలు చేసుకుని బాగా రాణించే అవకాశం ఉంది.కానీ వారు జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకుని నిరంతరం సమాజం కోసం పనిచేయడం అభినందనీయం. సమాజంలో అత్యంత దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్న గిరిజనుల అభ్యున్నతి విషయంలో జర్నలిస్టులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలి. గిరిజనులతో పాటు దళితులు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, నష్టాలపైనా దృష్టి సారించాలని కోరుతున్నాను

## పలువురు వైసీపీ పార్టీలో చేరిక

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ బూదూరు గురవయ్య అధ్యక్షతన గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గూడూరు టౌన్ యస్.సి సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు మరియు బి.యస్.పి పార్టీ గూడూరు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గిద్దలూరు రఘు,మైనారిటీ నాయకులు యస్.కె కరీముల్లా,యస్.కె ఎస్ ధాని,మహేష్,కిరణ్ కుమార్,టి.కిరణ్ బాబు తదితరులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వైసీపీ అట్ల శ్రీనివాసులు రెడ్డి, యల్లా శ్రీనివాసులు రెడ్డి,ఇందుకూరు జనార్ధన్ రెడ్డి, మనుబోలు కిష్టయ్య,కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## సర్-2026 వినతులు, అభ్యంతరాల పరిష్కారంపై క్షేత్రస్థాయి తనిఖీ

**తిరుపతి జీవ కోన, బైరాగి పట్టేడ, పేరూరు సచివాలయాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్--2026) ప్రక్రియలో భాగంగా వినతులు, అభ్యంతరాల పరిష్కారంపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మికంగా పరిశీలించారు. శనివారం తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో గల తిరుపతి అర్బన్ జీవకోన, బైరాగి పట్టేడ, తిరుపతి రూరల్ పేరూరు సచివాలయాలలో నిర్వహిస్తున్న సర్-2026 ప్రక్రియను తిరుపతి మున్సిపల్ కమీషనర్ ఎమ్. జయ కృష్ణతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న (బూత్ లెవల్ అధికారులు), బిఎల్ఏలు మరియు ఇతర సిబ్బంది హాజరు, వారికి కేటాయించిన విధులు, ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన నో-మ్యాపింగ్ కేసులు, అనమలీస్ కేసులు తదితర వివరాలను పరిశీలించి, కేసుల వారీగా పురోగతిని సమీక్షించారు. 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మ్యాపింగ్ సాధ్యం కాని కేసుల్లో సంబంధిత ఓటర్ల నుంచి నిబంధనల ప్రకారం అవసరమైన ఆధారాలను సేకరించి, బి ఎల్ ఓలు క్షేత్రస్థాయి విచారణ అనంతరం సంబంధిత వివరాలను రికార్డుల్లో నమోదు చేసి, నిర్ణీత విధానంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పేరు, ఇంటిపేరు, సంబంధం, జనన తేదీ తదితర వివరాల్లో వ్యత్యాసాల కారణంగా ఏర్పడిన అనమలీస్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల వివరాల్లో వయస్సు లేదా ఇతర డేటాలో వ్యత్యాసాలు ఉంటే, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించి నిబంధనల మేరకు సవరణలు చేపట్టాలని తెలిపారు. తల్లిదండ్రులు మరణించిన కేసులు, వయస్సు లేదా జనన సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక కేసులు వంటి వాటిలో అవసరమైన డిక్లరేషన్లు, ధ్రువపత్రాలు, విచారణ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, ప్రతి కేసుకు సంబంధించిన పత్రాలను భద్రపరచి, బి ఎల్ ఓ మరియు ఏ ఈ ఆర్ ఓ స్థాయిలో చేపట్టిన విచారణకు సంబంధించిన రికార్డులు స్పష్టంగా ఉండేలా చూడాలన్నారు. సర్--2026 ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్ ఎందుకు నిర్వహిస్తున్నారో, పేరు లేదా ఇతర వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని ఎలా సరిచేసుకోవచ్చో ప్రజలకు వివరించాలని బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లను ఆదేశించారు. ప్రజల నుంచి అవసరమైన ఆధారాలను స్వీకరించి, వారి సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఉండకుండా, అర్హత మరియు నివాస వివరాల ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా మ్యాపింగ్ ప్రక్రియలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వలస వెళ్లిన ఓటర్ల వివరాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారి ఓటు హక్కు నిరంతరంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సర్--2026లో గుర్తించిన ప్రతి నో-మ్యాపింగ్, అనమలీస్ కేసును నిర్లక్ష్యం చేయకుండా కేసు వారీగా విచారణ, ఆధారాల పరిశీలన, రికార్డు నిర్వహణ మరియు ఆన్‌లైన్ అప్‌లోడింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్ కేసులు లేకుండా నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఓటరుతో ప్రత్యక్షంగా వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తిరుపతి డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ అమరయ్య, ట్రైని డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి,తిరుపతి అర్బన్ రూరల్ తహసీల్దార్లు సురేష్ బాబు, జనార్ధన్, సంబంధిత ఎన్నికల అధికారులు, గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి ఐరాల - ప్రతి భక్తుడు సంతృప్తిగా భగవంతుడి దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు ఉండాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**కాణిపాక బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నాము -జిల్లాఎస్పీ తుషార్ డ్యూడి**






ప్రజాభూమి ప్రతినిధి,కాణిపాకం:

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కాణిపాకంబ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కాణిపాకం ఆలయ ఈఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ కాణిపాక వరసిద్ధివినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్,,ఈ ఓ పెంచల కిషోర్, ఆలయ చైర్మన్, బోర్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబరు 14 నుండి అక్టోబర్ 10 వరకు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా భక్తులకు మంచి దర్శనం కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు, కాణిపాక ఆలయగేటు వద్ద గట్టి భద్రత చర్యలు చేపట్టాలి, విద్యుత్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఫైర్ అధికారులు 24/7 విధులు నిర్వహించవలె అని తెలిపారు,రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా భక్తులకు మంచి దర్శనం కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు,ఆర్డీవో, డి.ఎస్.పి, ఆలయ ఈవో ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు, పది కాలాలపాటు భక్తుల గుండెల్లో నిలిచిపోయేలా బ్రహ్మోత్సవాలను నిర్వహించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ఆలయ ఈఓ అధ్యక్షతన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీ ద్వారా ప్రాథమిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆలయ ఈవో, విద్యుత్ అధికారులు, ఫైర్ ఆఫీస్ అధికారులు సమగ్రంగాఆలయం వెలుపల, ఆలయంలోపల విద్యుత్ సౌకర్యం ఎలా ఉన్నది, పరిశీ లించిసిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు, వాహనం తిరిగే సమయంలో విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆదేశించారు. చిత్తూరు ఆర్డిఓ ఆధ్వర్యంలో ప్రోటోకాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోటోకాల్లో ఎమ్మార్వోలను, డిప్యూటీ ఎమ్మార్వోలనువిధులు నిర్వహించడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయుచు న్నామని తెలిపారు చిత్తూరు ఆర్డీవో పర్యవేక్షణలోపై కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఉత్సవాలల్లో ఎలాంటిపొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా వీ విధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఉత్సవాలు సందర్భంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంబులెన్సులు, నైపుణ్యం కలిగిన డాక్టర్లను నియమిం చాలని డి ఎం హెచ్ ఓ ఆదేశించారు. డిపిఓ ఆధ్వర్యంలో కాణిపాక ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. కాణిపాక నగరంలో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు యాలని, భక్తులకు సురక్షితమైన తాగునీరు అందజేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు అధిక సంఖ్యలో నడపాలని ఆదేశించారు, ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రం ఉండే విధంగా జిల్లా పంచాయతీ అధికారి, గ్రామపం చాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు సందర్భంగా డ్రోన్ కెమెరాలు, మ్యాన్ ప్యాక్ లు ఏర్పాటు చేసుకుని ఆలయ పరిసర ప్రాంతాలలో గట్టి భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్యూ లైన్స్ నందు వేచి ఉండే భక్తులకు అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు అత్యవసర చికిత్స అందించుటకు అంబులెన్స్లు, వీల్ చేర్స్ అందుబా టులో ఉండాలి. నిరంతరం విద్యుత్ సరఫరా కొరకు అవసరమైన ఎడల కొత్తగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదాలు జరుగు ప్రదేశములను ఆలయ పరిసర ప్రాంతాలలో ముందుగా గుర్తించి తగు జాగ్రత్త తీసుకోవాలి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆనవాయితీగా నిర్వహించుచున్న వివిధ వాహన సేవలో స మయములందు ఉభయ దారుల సంప్రదాయాన్ని అనుసరించి రాత్రి 7 గంటల నుంచి వాహన సేవలు ప్రారంభించి రాత్రి 12 గంటల లోపల తిరిగి ఆలయానికి చేరే విధంగా వాహనాలు తిరగాలని పేర్కొన్నారు. త్వరలో 100 సీసీ కెమెరాలను కొనుగోలు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది. కాణిపాకం నుండి ప్రతి పది నిమిషాలకు, చిత్తూరుకు ఆర్టీసీ బస్సులు నడపాలి అని తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి మాట్లాడుతూ కాణిపాక బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నాము తెలిపారు. దేవాలయ ప్రాంగణము, సు పద మండపం, కోనేరు, బస్టాండు, కళ్యాణ కట్ట, ఆలయ పరిసర ప్రాంతాలలో ముఖ్య ప్రదేశాలలో రథోత్సవము, పుష్ప పల్లకి ఉత్సవములు సందర్భంగా తగినంత పోలీసు భద్రత సిబ్బంది నియమించడం జరుగుతుందని తెలిపారు, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసుకుని24 గంటలకు పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మణి నాయుడు, ఆలయ కమిటీ మెంబర్లు,ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ఫైర్ ఆఫీసర్, ఆర్డబ్ల్యూఎస్ సూపర్డెంట్ ఇంజనీర్, ఎస్పీడీఎస్ఎల్, డిఎంహెచ్ఓ, పడుకో డిపిఓ , ఆర్టీవో , ఆర్టిసి డిపో మేనేజర్, పి ఆర్ , ఆర్ అండ్ బి ఇంజనీర్లు, సంబంధిత డీఎస్పీలు, జిల్లా లోని ఈ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**వృద్ధులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ**





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి సేవా స్ఫూర్తిని అభిమానులందరూ కొనసాగించాలని అఖిల భారత చిరంజీవి యువత నాయకులు, జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు కోరారు. గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో శనివారం పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం అఖిల భారత చిరంజీవి యువత, మెగా బ్రదర్స్ సేవా సమితి--గూడూరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీగల చంద్రశేఖర్ రావు, రాబోయే చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆశ్రమంలోని వృద్ధులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి సినిమా అభిమానులను సేవా మార్గంలో నడిపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. చిరంజీవి గారి సేవా స్ఫూర్తితో గత పాతికేళ్లుగా మెగా బ్రదర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. మెగా ఫ్యామిలీ హీరోల జన్మదినాలను పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, పేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో అనాథలకు అండగా నిలిచి, వారి అంత్యక్రియలకు సైతం తమ సొంత ఖర్చులతో సహాయం చేస్తూ మానవతా సేవలను కొనసాగిస్తున్నామని తెలిపారు. చిరంజీవి గారి సేవా స్ఫూర్తి, మానవతా విలువలను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కె. మోహన్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి వృద్ధులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేసిన తీగల చంద్రశేఖర్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి గారు అనేక సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలిచారని, ఆయన చూపిన సేవా మార్గాన్ని కొనసాగిస్తూ ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందిస్తామని అన్నారు. “జై జనసేన -- సేవే లక్ష్యం” అనే స్ఫూర్తితో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులు, చిరంజీవి అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా అవసరమైన సందర్భాల్లో అనాథలకు అండగా నిలిచి మానవతా దృక్పథంతో సేవలందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు ఉప్పు సాయికిరణ్, గుంతమడుగు నవీన్, బి. వంశీకృష్ణ, సాయికృష్ణ, శశికుమార్, చెంచుకృష్ణ, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో పనబాకం జయరాం ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం అమాందురు పంచాయతీలో మెగా అభిమాని పనబాకం జయరాం ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్ మరియు అన్నయ్య చిరంజీవి స్ఫూర్తితో సేవా కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పనబాకం జయరాం మాట్లాడుతూ... “అన్నయ్య చిరంజీవి చూపిన సేవా మార్గంలోనే మేము ముందుకు సాగుతామని, ప్రతి ఏటా ఇలాగే అన్నయ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని” తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఆయుధాల వెంకటసుబ్బయ్య, ఆర్. మునికృష్ణ, ఎన్. నాగరాజు, ఏ. మురగ, సి. అమరేష్ తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదు

## కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడికి వ్యతిరేకంగా పోరాడుదాం

### పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం డి.రఫీ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి షేక్ షారుక్ మరియు జిల్లా కమిటీ సభ్యులు నేడు తిరిగి మాతృ సంస్థ చంద్రన్న వర్గం పి డి ఎస్ యు లో పెద్ద ఎత్తున చేరడం జరిగింది.నేడు నెల్లూరు నగరంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వి ఆర్ సి సర్కిల్ నుండి నెల్లూరు హాస్పిటల్ వరకు 200 మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వచనం జరిగింది. పీ.డీ.ఎస్.యు జిల్లా నాయకులు షైక్ షారుక్ అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు విద్యార్థి అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి ఘన నివాళు లు అర్పించారు. నెల్లూరు జిల్లాలో నిర్వహించిన పి డి ఎస్ యు జిల్లా జనరల్ బాడీ కార్యక్రమానికి పాల్గొని ప్రసంగించిన పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి రఫీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి డివి పోలయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పెరుగుతున్న ఫీజుల దోపిడీ, కాపిటేషన్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, హాస్టల్, రవాణా తదితర పేర్లతో విద్యార్థుల




తల్లిదండ్రులపై మోపుతున్న అదనపు ఆర్థిక భారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంపై ప్రభుత్వం సమర్థవంతమైన నియంత్రణను అమలు చేయడంలో విఫలమవుతోందని, విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టాలని కోరారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను



బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో మంత్రి నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి, ఖాళీగా ఉన్న సుమారు 2.50 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టుల నియామకాలు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించలేకపోయిందన్నారు. ఇది యువతపై చేసిన ఘోర మోసమని తెలిపారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు, నిరసనలు, వినతిపత్రాల సమర్పణ, చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. విద్య హక్కును కాపాడేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాటాల్లో పాల్గొనాలని పీ.డీ.ఎస్.యు పిలుపునిచ్చింది.

నెల్లూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా కె నవీన్, ఉపాధ్యక్షులుగా పి హర్ష, ప్రధాన కార్యదర్శిగా షేక్ షారుక్, సహాయ కార్యదర్శిగా ఫయాజ్, కోశాధికారిగా మస్తాన్, మరియు జిల్లా కమిటీ సభ్యులు ఆరు మందిని ఎన్నుకోవడం జరిగింది.

# నెల్లిపూడి సచివాలయం పరిధిలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, రికార్డుల పరిశీలన -- సచివాలయ సిబ్బంది పనితీరుపై సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
రాష్ట్రంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో నెల్లిపూడి సచివాలయం పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు శనివారం పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నెల్లిపూడి పరిధిలోని అంగన్వాడీ పాఠశాల, ఎంపీపీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను అధికారులు పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.



కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, ఓటర్లు సులభంగా రాకపోకలు సాగించే విధంగా మార్గాలు తదితర అంశాలపై దృష్టి సారించారు.అదేవిధంగా సచివాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ విధానం, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించి, ప్రభుత్వం నిర్దేశించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిశీలనతో పాటు సచివాలయ రికార్డుల తనిఖీ, సిబ్బంది పనితీరు సమీక్ష చేపట్టడం ద్వారా పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత విధానాన్ని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.నెల్లిపూడి సచివాలయం పరిధిలో జరిగిన ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత -ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

## పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలుపుదాం: అదనపు కమిషనర్ శారదా దేవి




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవ ఎనలేనిదని ఆయన అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో భాగంగా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్పోరేషన్ అధికారులు శుభ్రపరిచారు. స్వచ్ఛాంధ్రకు కట్టుబడి పరిశుభ్రతలో భాగస్వాములవుతామని ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నిత్యం నగరానికి వచ్చే వేలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల సేవ ఎనలేనిదని ఆయన చెప్పారు. నగరంలో మూడు షిఫ్టుల్లో పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. చెత్తా చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ ప్రజలు పడవేయరాదని అదనపు కమిషనర్ శారదా దేవి కోరారు. పరిశుభ్ర తిరుపతి సాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ ఎస్కే బాబు, హెల్త్ ఆఫీషర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్ , ఆర్ ఓ లు సేతు మాధవ్, రవి, డిఈలు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి మూడో విడత శిక్షణా కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
జ్ఞాన జ్యోతి మూడో రౌండ్ 22 , 24, 25 వ తేదీ వరకు 3 వ ఫేజ్ శిక్షణా కార్యక్రమం బాలికోన్నత పాఠశాల గూడూరు నందు నిర్వహించడమైనది. ఈ శిక్షణా కార్యక్రమంలో డి ఆర్ పి లు సుజన, మురళి సింగ్ పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు, అంగన్వాడీ కేంద్రాల్లో సమ్మిళిత విద్య పద్ధతులు మరియు సంరక్షణ గురించి శిక్షణ ఇచ్చారు. భవిత స్కూల్ టీచర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల్లో పుట్టుకతో వచ్చే వికలాంగత గురించి, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం ఎలాంటి అవకాశాలు ఇస్తున్నది విషయాల మీద కార్యకర్తలకు తెలిపారు. తరువాత మండల విద్యాశాఖ అధికారి కాంచన గారు కార్యకర్తలను ఉద్దేశించి కేంద్రం నందు హాజరు శాతం పెంచాలని వారి భవిష్యత్తుకు గట్టి పునాది ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఈ శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ వారి ద్వారానే వికలాంగత అంటే ఏంటి పుట్టిన తర్వాత ఎలాంటి లోపాలు వస్తాయి, వాటికి కారణాలు, పరిష్కార మార్గాలు చెప్పించడం జరిగినది.

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఎమ్మెల్యే సునీల్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజల సహకరించాలని ఇటీవల చిల్లకూరు మండలం కడివేడు భూములపై అనేక వార్తలు వచ్చాయని వీటిపై కలెక్టర్ తో సమావేశం అవుతున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని మూడో వార్డు దూర్జటి నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మొక్కలను నాటారు క్లీనింగ్ పై కమిషనర్ కు ఎమ్మెల్యే పలు సూచనలు తెలియజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం పరిసరాల పరిశుభ్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజలందరి భాగస్వామ్యం ఉంటేనే పరిశుభ్రత సాధ్యమవుతుందని అందరూ సహకరించాలని కోరారు కొంతమంది అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని చిల్లకూరు మండలం కడివేడు ప్రభుత్వ భూములపై అనేక వార్తలు వచ్చాయని దీనిపై కలెక్టర్ తో సమావేశమవుతున్నామని విచారణ జరిపించి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతామని అన్నారు క్రిస్ సిటీ, భూమల నష్టపరిహారంపై నాపై అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాకు ఎటువంటి సంబంధం లేదని లేఅవుట్ లు ఏర్పాటు చేస్తున్న వారు ప్రభుత్వాన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పాటించని వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ,నాయకులు ,బిల్లు చెంచురామయ్య ,శ్రీనివాసులు, చంద్రమౌళి, నరసింహుల నాయుడు ,గురవయ్య నాయుడు ,మోహన్ ,అల్లి భాష ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే





ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
డిగ్రీ పట్టాల పొందిన విద్యార్థిని విద్యార్థులు మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని నేడు అనేక రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జాయింట్ సెక్రటరీ గోపీచంద్ వెల్లడించారు గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జాయింట్ సెక్రటరీ గోపీచంద్ జె ఎన్ టి యు యూనివర్సిటీ అకాడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు కాలేజీ అధ్యాపకులు వారికి ఘన స్వాగతం పలికారు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపీచంద్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదువుకొని నేను డిగ్రీ పట్టాలు పొందారని జీవితంలో ముఖ్యమైన రోజులు ప్రారంభమయ్యాయని మంచి ఉద్యోగాన్ని సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఇంకా ఉన్నత చదువులు అయినా చదువుకోవచ్చు అని సూచించారు అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిరంతరం మారుతున్న సాంకేతికను తెలుసుకొని వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ విశ్వక్సేనా రెడ్డి మాట్లాడుతూ 2001 సంవత్సరంలో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించామని నూతన కోర్సులు ఏర్పాటు చేయడం జరిగిందని చీూాజ ఏ గ్రేడ్ అటానమస్ కళాశాలకు ఉన్నాయని పేర్కొన్నారు విద్యా బోధన మాత్రమే కాకుండా నూతన ఆలోచనలను పెంపొందిస్తూ స్పోర్ట్స్ మరియు సాంస్కృతిక రంగాల్లో కూడా విద్యార్థుల విద్యార్థుల్లో ఉండే ప్రతిభను పెంపొందించడం జరుగుతుందని అన్నారు నిరంతరం ఎన్నో విషయాలు తెలుసుకుంటూ మారుతున్న సాంకేతికను అవగాహన చేసుకోవాలని సూచించారు కలిసిమెలిసి తిరిగిన స్నేహితులు ఒకరి చిరునామాలు ఒకరు తెలుసుకుంటూ మరల ఉద్యోగాలు పొంది కలుసుకుంటామని బాధతో వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ , కొండారెడ్డి అన్ని విభాగాల ూణ లు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

### - ఎంఎస్ఎంఈడైరెక్టర్ చినబాబు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
రామచంద్రాపురం మండలం కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో శనివారం రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర ( సాసా) కార్యక్రమాన్ని వెరిటాస్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. చక్రవర్తి పర్యవేక్షణలో విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ప్రాగణంలో పిచ్చి మొక్కలు, గదులను, ఆరోగ్యపరికరాలను శుభ్రంచేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి చినబాబు మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి మనిషికి అత్యంత విలువైన సంపద అని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకం అన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, శుద్ధమైన తాగునీరు, పోషకాహారం, వ్యాధులపై అవగాహన వంటి అంశాలను ప్రజలకు తెలియజేయడంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని, “మన ఆరోగ్యం -- మన బాధ్యత, మన పరిసరాల పరిశుభ్రత -- మన బాధ్యత” అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలని, ఎన్ఎస్ఎస్ అంటే కేవలం సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదని,సమాజం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ లక్షణాలు మీ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థులుగా మీరు క్రమశిక్షణకు, దేశభక్తికి ప్రతీకగా నిలుస్తూ, ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చినబాబు కోరారు.వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధ్యాపకుడు శంకర్ రావు ‘స్వచ్ఛాంద్ర.. స్వర్ణాంధ్ర’ కార్యక్రమాన్ని గురించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.వైద్యులు మురళీకృష్ణ, జావిద్,జయశంకర్,పార్మసిస్ట్ జానకి,యుడిసి బాలాజీ,ఆరి మునిచంద్రనాయుడు,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ పెట్రోల్ పై ప్రశ్నించినందుకు వినియోగదారుడిపై పెట్రోల్ బంక్ యజమాన్యం దాడిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నాం



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
సిపిఐ జనమాల గురవయ్య మాట్లాడుతూ నచ్చనేరి లోని పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్ పోస్తున్నారని అనుమానం వచ్చి మనసముద్రం గ్రామం దళితుకు కుటుంబానికి చెందిన మహేష్ వినియోగదారుడు ప్రశ్నించినందుకు, ఆ బంక్ యజమాన్యం మరియు సిబ్బంది దౌర్జన్యంగా దాడి చేయడం అత్యంత దారుణం, అమానుషం. పెట్రోల్ లో కల్తీ జరుగుతోందని, బండి మైలేజ్ రావడం లేదని, ఇంజన్ లో సమస్యలు వస్తున్నాయని వినియోగదారుడు నిలదీస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, అతనిపై భౌతిక దాడికి పాల్పడటం, పెట్రోల్ బంకుల దోపిడీకి, గూండాయిజానికి నిదర్శనం. ఈ ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.వినియోగదారుడిపై దాడి చేసిన పెట్రోల్ బంక్ యజమాని మరియు సిబ్బందిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. ఆ పెట్రోల్ బంక్ లోని పెట్రోల్, డీజిల్ నాణ్యతపై వెంటనే అధికారులు శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపి విచారణ జరపాలి. కల్తీ నిర్ధారణ అయితే ఆ బంక్ లైసెన్స్ ను వెంటనే రద్దు చేయాలి.బాధిత వినియోగదారుడికి న్యాయం చేయాలి, రక్షణ కల్పించాలి. వినియోగదారుడు ప్రశ్నించడం అతని హక్కు. ఆ హక్కును కాలరాసే విధంగా దాడులు చేయడం సహించబోము. జిల్లా కలెక్టర్, పౌర సరఫరాల శాఖ మరియు పోలీస్ శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాం.

# మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ... దేశవ్యాప్తంగా “సేవా సంకల్ప్ మహోత్సవ్”

## ఢిల్లీలో జరిగిన “సేవా సంకల్ప్ మహోత్సవ్”... ప్రతినిధిగా పాల్గొన్న కోలా ఆనంద్



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి టౌన్
మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు... “పరిపాలన ప్రస్తావన 25 సంవత్సరాలు” దిగ్విజయంగా సాగుతున్న నేపథ్యంలో ఆయన పుట్టినరోజుని పురస్కరించుకొని సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2వ తేది వరకు దేశ వ్యాప్తంగా “సేవా సంకల్ప్ మహోత్సవ్ ( సేవా పక్షోత్సవాలు ) పేరిట ప్రజా సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించడమైనది. అందులో భాగంగానే ఈ రోజు ఢిల్లో జరిగిన సేవా సంకల్ప ఉత్సవ కమిటీ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ముఖ్య కమిటీ నేతలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, బొల్లిన నిర్మల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, మాజీ ఎస్.సి. మోర్చా అధ్యక్షులు సునీల్ ఇస్కా పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి
గూడూరు,
పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజలందరూ శుభ్రతను పాటిస్తూ సహకరించాలని గూడూరు పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్ కోరారు.గూడూరు పట్టణంలోని మూడవ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ సిబ్బంది టీడీపీ నాయకులు రోడ్లు పరిసరాలను శుభ్రం చేశారు చెత్తను తొలగించారు కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రావని ప్రజలందరూ చెత్త ఎక్కడంటే అక్కడ వేయకుండా కృపాలకు సంఘ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య ,పులిమి శ్రీనివాసులు ,రహీం, చంద్రమౌళి,అల్లి భాష,మోహన్, నరసింహుల నాయుడు ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 23 ఆగస్టు 2026

# ఎర్రమరెడ్డిపాళెంలో హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రేతో క్షయ నిర్ధారణ పరీక్షలు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
తిరుపతి జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారిణి డాక్టర్ శైలజ ఆదేశాల మేరకు, రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, టిబి సూపర్వైజర్ సుమశ్రీ పాల్గొని, హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే మెషిన్ సహాయంతో క్షయ అనుమానిత వ్యక్తులకు ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి, అవసరమైన తదుపరి పరీక్షలు, వైద్య సేవలకు అనుసంధానం చేయడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.



హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రేతో ప్రయోజనాలు

చేతిలో సులభంగా తీసుకెళ్లగలిగే హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే పరికరంతో గ్రామీణ ప్రాంతాల్లోనే ఛాతీ పరీక్షలు నిర్వహించే అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రాలకు చేరుకోవడం కష్టంగా ఉన్నవారు, వృద్ధులు, బలహీనులు మరియు క్షయ అనుమానితులకు వారి ప్రాంతంలోనే స్క్రీనింగ్ నిర్వహించడం ద్వారా క్షయ వ్యాధిని త్వరగా గుర్తించే అవకాశం పెరుగుతుంది. క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకోవడం వల్ల రోగి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందే ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయొద్దు

రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, ఛాతీలో నొప్పి, కఫంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. క్షయ వ్యాధి నయం చేయగలిగిన వ్యాధి అని, వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా మరియు పూర్తి వ్యవధి తీసుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉన్న పరీక్షలు, చికిత్స మరియు మార్గదర్శకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
"క్షయాన్ని ముందుగానే గుర్తిద్దాం -- పూర్తి చికిత్స తీసుకుందాం -- ఇతరులకు వ్యాప్తిని అరికడదాం" అనే సందేశంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, 2030 నాటికి టీబీ లేని భారతదేశం లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అంజనా భాయి, ఎమ్ఎల్హెచ్పీ శిరీష, ఆశాకార్యకర్తలు ఉమ, వరలక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై ఉపాధ్యాయులకు అవగాహన

## పోక్సో, మహిళా రక్షణ, సైబర్ నేరాలపై నాయుడుపేటలో సదస్సు -అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.
విద్యార్థినుల భద్రత, రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నాయుడుపేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రభుత్వ ఉపాధ్యాయులకు పోక్సో చట్టం, మహిళల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాయుడుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలల్లో బాలికలతో వ్యవహరించే సమయంలో పాటించాల్సిన నిబంధనలు, వారి భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను పోలీస్ అధికారులు వివరించారు.

పోక్సో చట్టంపై అవగాహన అవసరం

బాలికలపై లైంగిక వేధింపులు, దాడులను





నిరోధించేందుకు అమల్లో ఉన్న పోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలను గోప్యంగా ఆలకించి, విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థినుల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు అనుమానాస్పద పరిణామాలను గుర్తించి తక్షణమే స్పందించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, సందేశాలు, నకిలీ లింకులు, సోషల్ మీడియా ఖాతాల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని, మోసపూరిత కాల్స్ లేదా సందేశాలు వచ్చినప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని, బాధ్యతాయుతంగా వ్యవహరించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. సదస్సులో పాల్గొన్న నాయుడుపేట మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ పాఠశాలల్లో బాలికలకు అనుకూలమైన, భద్రమైన వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థినులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకాల మండలంలో హైపర్ సెన్సిటివ్ గ్రామాలలో పోలీసుల గస్తీ నిర్వహణ..!

## రౌడీషీటర్లు,ట్రబుల్ మేకర్లు,పాత కేసుల్లో ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్.....పాకాల సి.ఐ టి.చిన్న గోవిందు..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్.పి ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సున్నిత,హైపర్ సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ"పల్లె నిద్ర"కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పాకాల సీఐ టి.చిన్న గోవిందు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రాత్రి బస చేసి స్థానిక పరిస్థితులను పరిశీలించడంతో పాటు,ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో బస చేసి స్థానిక పరిస్థితులను పరిశీలించడంతో పాటు,ప్రజల సమస్యలను తెలుసుకుని నేరాల నివారణ,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. పాకాల పోలీస్





స్టేషన్ పరిధిలోని వల్లివేడు,చంద్రగిరివారిపల్లి గ్రామంలో పాకాల సి.ఐ టి.చిన్న గోవిందు,ఎస్.ఐ తరుణ్,ఏ.ఎస్.ఐ దయాకర్,మరియు సిబ్బంది కలిసి "పల్లె నిద్ర"కార్యక్రమం నిర్వహించారు. కె.వడ్డేపల్లి గ్రామంలో ఎస్.ఐ నాగ మంజుల ప్రజలతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్.ఐ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో పాకాల పట్టణం,ఉప్పరపల్లి పంచాయతీల్లో గస్తీ నిర్వహించి ప్రజలకు ఎన్నికల దృష్ట్యా అవగాహన కల్పించారు. రౌడీషీటర్లు,ట్రబుల్ మేకర్లు,పాత కేసుల్లో ఉన్న వ్యక్తులకు పోలీసుల కౌన్సెలింగ్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అనుమానితులు,సమస్యాత్మక వ్యక్తులను తహశీల్దార్ ఎదుట బైండ్ ఓవర్ చేసే ప్రక్రియ వేగవంతం. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని హైపర్ సెన్సిటివ్ గ్రామమైన వల్లివేడు గ్రామంలో పాకాల పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి "పల్లె నిద్ర"కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిస్థితిని పరిశీలించి,స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఎన్నికల నిబంధనలు మరియు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ప్రజలకు భద్రతపై భరోసా కల్పిస్తూ,ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ అన్ని విధాలా అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాకాల ఎస్.ఐలు సి.తరుణ్,నాగ మంజుల,గోపి నాయక్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రచారానికి టీడీపీ శ్రీకారం

## నవాబుపేటలో విస్తృత ప్రచారం.. గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండలంలోని నవాబుపేట గ్రామంలో టీడీపీ నాయకులు విస్తృతంగా పర్యటించి గ్రామ పెద్దలు, ప్రజలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాడు కాంగ్రెస్‌కు కంచుకోట.. నేడు వైసీపీ వర్గీయుల గ్రామంగా పేరొందిన నవాబుపేటలో టీడీపీ ప్రచారానికి శ్రీకారం చుట్టడం స్థానికంగా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల





తో సమావేశమైన నాయకులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని నాయకులు గ్రామ ప్రజలను కోరారు. టీడీపీ మద్దతుదారులకు ప్రజలు అండగా నిలిస్తే గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామం లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుస్తుండటంతో మండలంలో రాజకీయ సందడి నెలకొంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మామిడి గోవిందయ్య, మైనార్టీ నాయకులు ఎస్.కె. రంతుల్లా,ఎస్. కె. మీరా మోహిద్దీన్, ఎస్. కె . అమీర్ బాషా తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతులు తప్పనిసరి

## ఉత్సవాల్లో డీజేలు, ఆర్కెస్ట్రా రికార్డింగ్ డాన్సులు నిషేధం . ఉత్సవ మండపం వద్ద తప్పనిసరి సీసీ కెమెరాలు , ఉత్సవ కమిటీ సభ్యులతో సిఐ జయచంద్ర సమావేశం,

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ లో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఉత్సవ కమిటీ సభ్యులకు సీఐ జయచంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయ చంద్ర మాట్లాడుతూ రోడ్డులో మండపాలు ఏర్పాటుకు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రోడ్డులో నిర్వహిస్తే పంచాయతీ, ఎలక్ట్రికల్ అనుమతులు తీసుకోవాలన్నారు. ఉత్సవంలో డీజే, ఆర్కెస్ట్రా, రికార్డింగ్ డాన్సు నిషేధమన్నారు. మూడు రోజులకు వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయాలన్నారు. ఉత్సవాల నిర్వహిస్తూ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్న పూర్తి బాధ్యత కమిటీ సభ్యులు వహించాలన్నారు. మండపాలు ఏర్పాటు కోసం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, పంచాయతీ అనుమతులు కచ్చితంగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద ఘర్షణలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఆర్గనైజర్స్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనంతరం డీజే నిర్వాహకులను బైండోవర్ చేశారు.



# అధ్యక్షులు ఆర్. చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు నందు సాధారణ సమావేశము



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు నందు సాధారణ సమావేశము అధ్యక్షులు ఆర్. చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది. ఈ సమావేశమునకు ఉపాధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు, సింగల్ విండో అధ్యక్షులు వి. బత్తిరెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు జు. రమేష్ రెడ్డి ఎంపిక శ్రేణి కార్యదర్శి సెల్వకుమారి మరియు సిబ్బంది ఎల్లరు పాల్గొన్నారు. ఈ సమావేశమునందు దిగువ తెలిపిన అభివృద్ధి నిర్మాణపు పనులు ప్రతిపాదనలు పంపుటకు చర్చించి తీర్మానించడమైనది. మరియు ఇప్పుడున్న షాపింగ్ కాంప్లెక్స్ పై నూతనముగా మొదటి అంతస్తుపై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుటకు ప్రతిపాదనలు పంపుటకు చర్చించి తీర్మానించడమైనది. 2019 సంవత్సరములో కమిటీకి ఏ అధికారాలు వున్నాయో వాటిని మరల తిరిగి ఇప్పుడు ఆ అధికారాలు వుండవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని కోరుటకు చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, వైస్ చైర్మన్ ఎం. గంగిరెడ్డి, మరియు డైరెక్టర్లు సామ అంకయ్య,కె. మాధవరెడ్డి,దాసరి చలపతి,ఎర్రి రమేష్,వై. చంద్రవతి,కె. భాగ్యలక్ష్మి,ఎ. రేష్మ,గాలి భూలక్ష్మి,కద్రిగ జయకుమారి,ఎం. సునీత,ఎస్.కె. మహమ్మద్ షఫీ,మండల యాదగిరి,యానాదయ్య,షేక్ హమీదా మరియు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వైఎస్ఆర్సిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
ఎయిర్పోర్ట్ నందు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ మరియు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణని మర్యాదగాపూర్వకంగా డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంలి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకులు వినోద్ సెలవా వేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకులు, ప్రభాకర్ భాస్కర్, సాంబశివ రెడ్డి వెంకటేష్, యుగంధర్, ఉపేంద్ర, కుమార్ కలవడం జరిగింది.

# జూదం, బహిరంగ మద్యపానంపై డ్రోన్ నిఘా

**– అసాంఘిక కార్యకలాపాల కట్టడికి చర్యలు – సీఐ టి. నరసింహులు**



ప్రజాభూమి, వేంపల్లె
శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా బీట్ విధుల్లో భాగంగా పోలీసులు ప్రత్యేక నిఘా చేపట్టారు. స్థానిక ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి కుమ్మరాంపల్లె గ్రామం వరకు డ్రోన్ ద్వారా పర్యవేక్షణ నిర్వహించినట్లు సీఐ టి. నరసింహులు తెలిపారు. జూదం, బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ నిఘా చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జూదం, బహిరంగంగా మద్యం సేవించడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు బీట్ పెట్రోలింగ్‌తో పాటు డ్రోన్ నిఘాను కొనసాగిస్తామని సీఐ నరసింహులు తెలిపారు.

# ఎస్వీబీసీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మహా రుద్ర వారాహి స్వామి అలియాస్ (బాబు)

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ సంస్థ శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) నూతన చైర్మన్‌గా శ్రీధర్ వర్మ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో మహా రుద్ర వారాహి స్వామి అలియాస్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మకు మహా రుద్ర వారాహి స్వామి అలియాస్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్వీబీసీ ద్వారా భక్తులకు మరింత మెరుగైన ఆధ్యాత్మిక సేవలు, భక్తి కార్యక్రమాలు అందించాలని ఆకాంక్షించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలను, సనాతన ధర్మ ప్రచారాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంలో ఎస్వీబీసీ కీలక పాత్ర పోషించాలని మహా రుద్ర వారాహి స్వామి అలియాస్ బాబు పేర్కొన్నారు. భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే విధంగా నాణ్యమైన భక్తి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయాలని, దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు శ్రీవారి ఆధ్యాత్మిక సందేశాలను మరింత విస్తృతంగా చేరవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని, నందమూరి కుటుంబ సభ్యులు, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఇతర రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, తిరుపతి కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీటీడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం మరియు డీఏహెచ్ఓ డాక్టర్ చిట్టిబాబు సంయుక్తంగా తిరుపతి జిల్లాలో నిర్వహిస్తున్న ఎల్‌నినోపై విస్తృత పర్యటనలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావంతో సంభవించే ప్రతికూల పరిస్థితుల నుంచి పంటలు, పశుసంపదను సంరక్షించుకునేందుకు పీఎండీఎస్ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ప్రభావం పంటలు మరియు పశుసంపదపై పడకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం, పశుసంపద సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏహెచ్ఓ డాక్టర్ చిట్టిబాబు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎం. ఊహ, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ దామా అయ్యప్ప నాయుడు, వెటర్నరీ అసిస్టెంట్ దేవిక, ఐసీఆర్పీ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షి అంబ సమేత ఏకాంబరేశ్వర స్వామి మహా కుంభాభిషేకం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట మండలం తూకివాకం గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షి అంబ సమేత ఏకాంబేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేకం మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని అర్చకులు రవేష్ తెలిపారు. రేణిగుంట మండలం తూకివాకం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి అంబా సమేత ఏకాంబేశ్వర స్వామి దేవస్థానంలో ఈ శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు మహా కుంభాభిషేకం మహోత్సవాలను నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శనివారం వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# రేణిగుంట విమానాశ్రయంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు ఘన స్వాగతం.



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం తిరుపతి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం వెలుపల బొత్స సత్యనారాయణకు పూలబొకేలు అందించి పార్టీ శ్రేణులు ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం ఆయన విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# కోనేరును నీటి నింపండి -నిమజ్జనానికి సిద్ధం చేయాలి -గణేష్ ఉత్సవ కమిటీ వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్ వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో హిందూపురం పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లపై గణేష్ ఉత్సవ కమిటీ దృష్టి సారించింది. పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్న గుడ్డం రంగనాథస్వామి దేవాలయం కోనేరులో తక్షణమే నీటిని నింపి, అవసరమైన మౌలిక వసతులను సిద్ధం చేయాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గుడ్డం రంగనాథస్వామి దేవాలయం కోనేరు అభివృద్ధికి రూ.1.50 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం కోనేరు అభివృద్ధి పనులు కొనసాగుతున్నందున, వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. సెప్టెంబర్ 14 వినాయక చవితి, 21 తేదీల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో కోనేరులో తగిన స్థాయిలో నీటిని నింపడంతో పాటు దేవాలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, రాకపోకలు, భద్రత తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. కమిటీ సభ్యుల వినతిపై కమిషనర్ మల్లికార్జున స్పందిస్తూ నిమజ్జన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ కూడా సూచించారని తెలిపారు. సోమవారం నుంచే గుడ్డం కోనేరులో నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, నిమజ్జనం సమయానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని వెల్లడించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రను ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి మరో వినతిపత్రం అందజేశారు. గణేష్ మండపాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిమజ్జన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గుడ్డం రంగనాథస్వామి దేవాలయం కోనేరు అభివృద్ధికి రూ.1.50 కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. సోమవారం నుంచి కోనేరులో నీటిని నింపుతామని, నిమజ్జన సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. కోనేరు వద్ద నిమజ్జన కార్యక్రమాలను తిలకించే ప్రజల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని డాక్టర్ సురేంద్ర తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసు, మున్సిపల్ తదితర శాఖల అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లించకుండానే ప్రచార జాతర....!

### -డివైడర్లపై కార్పొరేట్ ఫ్లెక్సీలు -మున్సిపల్ కార్యాలయం ముందే నిబంధనలకు తూట్లు -దృష్టి సారించని యంత్రాంగం -ఆదాయానికి గండి





ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ పరిధిలో ప్రకటనలు, ఫ్లెక్సీలు, ఇతర ప్రచార హోల్డింగ్స్ ఏర్పాటు చేయాలంటే నిబంధనల ప్రకారం ముందుగా ప్రకటన పన్ను చెల్లించాల్సి ఉంది. పన్ను చెల్లించకుండా ప్రచార సామాగ్రిని ఏర్పాటు చేసే వారిపై పురపాలక చట్టం మేరకు చర్యలు తీసుకునే అధికారం మున్సిపల్ యంత్రాంగానికి ఉన్నప్పటికీ హిందూపురం పట్టణంలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల కళ్లముందే కాదు పురపాలక అధికారుల కళ్ల ముందే ఫ్లెక్సీలు వెలుస్తున్నా చర్యలు కనిపించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో పురపాలక సంఘం ఏర్పాటు చేసిన డివైడర్లు ప్రస్తుతం కార్పొరేట్ సంస్థల ప్రచార వేదికలుగా మారుతున్నాయి. ఇటీవల ఓ కార్పొరేట్ ఆసుపత్రిని కేంద్ర మంత్రి ప్రారంభించడంతో ఆ ప్రారంభోత్సవ ప్రచారంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట డివైడర్ల మధ్యలో పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆరు రోజులుగా అవి పట్టణంలోని అనేక ప్రాంతాల్లో దర్శనమిస్తున్నా పురపాలక అధికారులు వాటిని తొలగించకపోవడం, ప్రకటన పన్ను వసూలు చేశారా లేదా అన్నది స్పష్టంగా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**పన్ను ముందా.. ఫ్లెక్సీ ముందా..**

పురపాలక సంఘ పరిధిలో వాణిజ్య ప్రకటనలు ఏర్పాటు చేసుకునే వారికి నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత ప్రకటన పన్ను చెల్లించిన అనంతరం మాత్రమే ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, ఇతర ప్రచార సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. పన్ను చెల్లించకుండా ఏర్పాటు చేసిన వాటిపై పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే పట్టణంలో పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి సంబంధించిన పన్ను వసూలు చేశారా.. అనుమతులు ఉన్నాయా...అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. పన్ను చెల్లించిన తర్వాతే ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంటే.. ముందుగా ఫ్లెక్సీ వచ్చి, ఆ తర్వాత పన్ను ఎప్పుడు వస్తుంది అనే ప్రశ్నలు పట్టణ ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**మున్సిపల్ కార్యాలయం ముందే వెలసినా చర్యలేవీ...**

ఈ వ్యవహారంలో అత్యంత ఆసక్తికరమైన అంశం పురపాలక సంఘం కార్యాలయం ముందుభాగంలో ఉన్న డివైడర్లపైనే ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం. పట్టణంలో ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉంటే అధికారుల దృష్టికి రాలేదని చెప్పుకునే అవకాశం ఉండేది. అయితే మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న డివైడర్లపైనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రోజుల తరబడి కొనసాగుతున్నా వాటిపై చర్యలు లేకపోవడం అధికారుల పర్యవేక్షణపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రతిరోజూ అధికారులు, సిబ్బంది కార్యాలయానికి రాకపోకలు సాగిస్తుంటారు. అయినప్పటికీ కార్యాలయం ముందున్న ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణమేంటన్నది ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

**అధికారం ఉంది.. చర్యలు ఎందుకు లేవు**

పన్ను చెల్లించకుండా ప్రకటనలు ఏర్పాటు చేసిన వారిపై మున్సిపల్ చట్టం మేరకు చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉన్నప్పటికీ, ఆ అధికారాన్ని ఎందుకు వినియోగించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పన్ను చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్రకటనలను తొలగించాలి. అవసరమైతే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. అయితే ఇవేవీ జరగకపోతే నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు రావడం సహజమే. అధికారం లేక చర్యలు తీసుకోలేకపోవడం ఒకటైతే.. అధికారం ఉండి కూడా చర్యలు తీసుకోకపోవడం మరొకటి. హిందూపురంలో ఇప్పుడు రెండో పరిస్థితి కనిపిస్తోందని పట్టణవాసులు అంటున్నారు.

**కార్పొరేట్ సంస్థలకు మినహాయింపులా....**

సాధారణంగా చిన్న వ్యాపారులు, స్థానిక సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించే చర్యలు చేపడతారని స్థానికులు పేర్కొంటున్నారు. మరి పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రచార ఫ్లెక్సీల విషయంలో అదే నిబంధనలు ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలి. సంస్థ పరిమాణం, వ్యాపార స్థాయి, రాజకీయ పరిచయాలు, ఫ్లెక్సీలో ఎవరి ఫొటో ఉందన్నదానితో నిబంధనలు మారకూడదని ప్రజలు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే ఫొటో ఉంటే..**
**తొలగింపులో వెనుకడుగేనా...**

ఇక ప్రచార ఫ్లెక్సీల్లో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఫొటో ఉంటే వాటిని తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఎమ్మెల్యే ఫొటో ఉండటం వల్ల ప్రకటన పన్ను నుంచి ఏమైనా మినహాయింపు ఉంటుందా, ఉంటే దానికి సంబంధించిన నిబంధన ఏమిటి అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. ప్రజా ఆస్తిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి సంబంధించిన నిబంధనలు, పన్ను చెల్లింపు అంశం ఫ్లెక్సీలో ఉన్న వ్యక్తుల ఫొటోల ఆధారంగా మారకూడదని పట్టణ ప్రజలు అంటున్నారు.

**పురపాలక ఆదాయానికి ఎంత గండి**

పట్టణంలోని ప్రధాన రహదారులు, డివైడర్లపై పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రకటనలు ఏర్పాటు చేసుకునే పరిస్థితి ఉంటే పురపాలక సంఘానికి గణనీయమైన ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ప్రతి ప్రకటనపై నిబంధనల ప్రకారం పన్ను వసూలు చేస్తే ఆ మొత్తాన్ని పట్టణ అభివృద్ధికి వినియోగించవచ్చు. అయితే పన్ను వసూలు చేయకుండా ఫ్లెక్సీలను కొనసాగించేందుకు అవకాశం ఇస్తే ఒకవైపు పురపాలక సంఘం ఆదాయాన్ని కోల్పోతుండగా, మరోవైపు నిబంధనలను ఉల్లంఘించే వారికి పరోక్షంగా ప్రోత్సాహం లభిస్తున్నట్లవుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ....**

పట్టణవ్యాప్తంగా ఎన్ని ప్రకటన ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఉన్నాయి, వాటిలో ఎన్ని అనుమతులు పొందాయి, ఎన్ని ప్రకటన పన్నులు చెల్లించాయి, పన్ను చెల్లించని వాటిపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎన్ని ఫ్లెక్సీలు తొలగించారు అనే వివరాలను పురపాలక అధికారులు ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయం ఎదుటే పన్ను చెల్లింపు, అనుమతుల నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఉన్నాయి. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

**తొలగించడంతో పాటు చర్యలు తీసుకుంటాం – అబ్దుల్ నత్తార్ టి.పి.ఓ**

హిందూపురం పట్టణంలోని డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై పురపాలక సంఘం దృష్టి సారించింది. పురపాలక సంఘ నిబంధనలకు అనుగుణంగా ప్రకటన పన్ను చెల్లించిన అనంతరం మాత్రమే ఫ్లెక్సీలు, ఇతర ప్రచార హోర్డింగ్స్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పన్ను చెల్లించకుండా లేదా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ప్రకటనలను పరిశీలించి తొలగించడంతో పాటు, సంబంధిత వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీలపై అధికారులు పరిశీలన చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకుంటాము. ప్రజా ఆస్తులైన డివైడర్లను వాణిజ్య ప్రకటనలకు వినియోగించే విషయంలో పురపాలక సంఘ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

# కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి: సీపీఐ

### రాయలసీమ ప్రజల న్యాయ ప్రయోజనాల కోసం శాశ్వత బెంచ్ తప్పనిసరి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

రాయలసీమ ప్రాంత ప్రజల న్యాయ పరమైన ఇబ్బందులను దృష్టిలో ఉం చుకుని కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్హొ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా టిడిపి అధికారంలోకి వచ్చినప్పుడు కర్నూల్ లో బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సర్క్యూట్ బెంచ్‌లు, మొబైల్ కోర్టులు వంటి తాత్కాలిక విధానాలు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేవని అయన పేర్కొన్నారు. రాయలసీమకు న్యాయ పరిపాలనలో సముచిత ప్రాధాన్యం



కల్పించేందుకు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయడం అవసరమని పేర్కొన్నారు. రాయలసీమ ప్రజలకు న్యాయం అందుబాటులోకి రావాలంటే కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటైతే రాయలసీమలోని ప్రజలు ప్రతి న్యాయపరమైన అంశం కోసం అమరావతి వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన తెలిపారు. దీనివల్ల ప్రజలకు ప్రయాణ భారం, సమయం, ఆర్థిక వ్యయం తగ్గడంతో పాటు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం రాయలసీమ వ్యాప్తంగా న్యాయవాదులు చేపడుతున్న విధుల బహిష్కరణ, ఆందోళనలకు సీపీఐ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జగదీష్ కోరారు. ప్రభుత్వం స్పందించకుండా ఆలస్యం చేస్తే ప్రజలు, న్యాయవాదులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రాయలసీమకు న్యాయపరమైన సమాన అవకాశాలు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామనిహొజగదీష్ స్పష్టం చేశారు.హొఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, పద్మావతి, రమణ, రాజేష్ గౌడ్, కృష్ణుడు, ధనుంజయ, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి మాజీ కౌన్సిలర్ కోడి రమణ విరాళం-అన్నదానానికి నిత్యవసర సరుకులు అందజేత



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం లో శ్రావణ శనివారం సందర్భంగా శనివారం కోడి రమణ నిత్యవసర సరుకులను ఆలయ అర్చకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసం పురస్కరిం చుకుని ఆలయానికి వచ్చే భక్తులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహకారంగా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సేవ చేయడం తనకు ఎంతో మనశ్శాంతినిచ్చిందని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు కోడి రమణకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలుఅందజేశారు. నిత్యం సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండే కోడి రమణ సేవలను భక్తులు అభినందించారు.

## ఎస్, ఐ, ఆర్,ప్రక్రియలో అభ్యర్థుల ఓట్లు పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట: (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా రేణిగుంట ఎంపీడీఓ కార్యాలయ మందిరంలో నోటీసులు అందిన అభ్యర్థుల నుంచి సంబంధిత ధ్రువపత్రాలను స్వీకరించి పరిశీలించారు. నోటీసులు అందుకున్న అభ్యర్థులు తమ వద్ద ఉన్న అవసరమైన డాక్యుమెంట్లను తీసుకువచ్చి అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా రేణిగుంట తహసీల్దార్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్, ఎంపీడీఓ రవిచంద్ర పాల్గొని అభ్యర్థులు సమర్పించిన పత్రాలను పరిశీలించారు.(ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా అర్హతకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి,అవసరమైన వివరాలను నమోదు చేశారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా ఈరోజు జనసేన పార్టీ ఆధ్వర్యంలో, శ్రీకాళహస్తిలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి సమాజ సేవలో, సినీ రంగంలో అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ ఆయనకు దీర్ఘాయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గరికపాటి చంద్ర,డు మ్ము రాయల్,ఈర్ల చిరంజీవి,పర్వతాల హరికృష్ణ,కుమార్,రఘు, మోహన్,రవితేజ, హరి ప్రసాద్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



## మెగా రక్తదాన శిబిరం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం హిందూపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ నేతృత్వంలోని బృందంతో కలిసి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ హిందూపురం సాయి రక్తదానం చేశారు. రక్తదానం అనంతరం నిర్వాహకులు హిందూపురం సాయిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ఒకరి ప్రాణాన్ని కాపాడే గొప్ప సేవ అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన వారధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు, మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తనతో కలిసి కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమానికి నాయకత్వం వహించిన ఆకుల ఉమేష్, ఆయన బృంద సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రాము, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## రథం మరమ్మతులకు టిడిపి నాయకుడి వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి వారి బ్రహ్మరథోత్సవం సందర్భంగా రథం మరమ్మతుల నిమిత్తం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంగేష్ రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ చంద్ర, కమిటీ సభ్యులు ఆకుల సూరికి అందజేశారు. బ్రహ్మరథోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రథం మరమ్మతులకు అవసరమైన సహాయాన్ని అందించినట్లు మంగేష్ తెలిపారు. భక్తుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు టింబర్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు ఫణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల క్రాస్ లో అన్నదాన కార్యక్రమం

### 60 వారాలు పూర్తి చేసుకున్న కార్యక్రమం



ప్రజా భూమి శింగనమల

మండల పరిధి మరో కొమ్మ క్రాస్ లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ శనివారం అన్నదాన కార్యక్రమానికి గొర్ల సంఘం వారు 40 కేజీల బియ్యం విరాళం అందజేశారు అన్ని దానాల కెల్లా అన్న దానం చాలా గొప్పదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామం వారు ప్రజాపతినిధులు రహదారి బాటసారులు వాహనదారులు పాల్గొన్నారు



## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

### -ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాశీంధ్ర



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎన్.ఎస్.పి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అంజలి దేవి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్,ఎన్ సి సి, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ అంజలీదేవి హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించడం జరుగుతోందన్నారు. అయితే గత వారం స్వాతంత్ర దినోత్సవం కారణంగా ప్రస్తుతం నిర్వహించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలోభాగంగా కళాశాల వెలుపల ఉన్న పార్క్ లోని ఇరువైపులా భాగాన్ని ఎన్ఎస్ఎస్, యన్.సి.సి వాలంటీర్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులుగా ఉన్న శుభ్రం చేశారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా. యశోద రాణి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.హరీష్ బాబు, ఎన్.సి.సి అధికారి సుమంగళి, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ.రంగనాయకులు, అధ్యాపకులు భోజప్ప, ప్రకాష్ రావ్, డాక్టర్ రవి నాయక్, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎంపీ, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో శనివారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం, పారిశుద్ధ్య అలవాట్లు, మొక్కల పెంపకం మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాం. విద్యార్థులు తమ ఇళ్లలో కూడా తడి, పొడి చెత్తను వేరు చేసేలా కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పగించాం. చిన్ననాటి నుంచే పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి మంచి అలవాట్లను అలవర్చుకుంటే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతాం. ప్రతి విద్యార్థి బాధ్యతగల పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మున్సిపల్ కమిషనర్ ఇంచార్జ్, వివిధ సంస్థల కార్పొరేషన్ డైరెక్టర్లు, స్థానిక నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, బంధువుకు రాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

ఆదివారం , ఆగష్టు 23, 2026






## మచిలీపట్నంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

### సినీ రంగానికి గాడ్‌ఫాదర్ చిరంజీవి: జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సినీ దిగ్గజం, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను నాయకులు, జనసైనికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు.స్వర్ణయుగం లాంటి సినీ ప్రస్థానం:ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ.. సినీ రంగ రారాజుగా, కళామతల్లి ఇలవేల్పుగా చిరంజీవి ప్రస్థానం ఒక స్వర్ణ యుగంలా సాగిందని కొనియాడారు. "తన ప్రతి చిత్రంతో తన రికార్డులను తానే తిరగరాస్తూ, కాసుల వర్షం కురిపించిన ఘనత ఆయనది. ఆయన మేనరిజం, నటన నేటికీ కొత్తదనాన్ని పంచుతూ అభి మానుల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిపెట్టాయి. స్వయంకృషినే నమ్ముకున్న నటరుషిగా, మొత్తం చిత్రపరిశ్రమకే ఆయన నవయుగ గాడ్‌ఫాదర్‌గా నిలిచారు" అని పేర్కొన్నారు. మచిలీ పట్నం అభివృద్ధికి ప్రత్యేక నిధులు – ఆపద్బాంధవుడు చిరంజీవి:గతంలో కేంద్ర మంత్రిగా సేవలు అందించిన సమయంలో మచిలీపట్నం అభివృద్ధి కోసం చిరంజీవి ₹5 కోట్ల నిధులు సమకూ ర్చారని గడ్డం రాజు గుర్తుచేశారు. బ్లడ్ బ్యాంక్ ద్వారా వేలాది మందికి ప్రాణదాతగా నిలవడమే కాకుండా, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ నిజమైన ఆపద్బాంధవుడిగా ఖ్యాతి గడించారని కొనియాడారు. చిరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.హాజరైన ముఖ్యాంశా లు: ఈ వేడుకల్లో జనసేన నాయకులు వంపుగడవల చౌదరి, పినిశెట్టి వేణు, కర్రీ మహేష్, మహమ్మద్ సమీర్, కూనపరెడ్డి ప్రసాద్, మంత్రి పృధ్వి, తిరుమల శెట్టిరాజు, పలనియప్పరెడ్డి కోటి, కొల్లపల్లి గణేష్, మహేష్, తోట రాజేష్, కొక్కు రాజేష్, దేవనూరి వీరబాబు, బీరం సుదర్శన్, జొన్నల ప్రసాద్, ఈవ న మణిబాబు, వేముల వెంకటేశ్వరరావు, వర్రె శివ, కొండమేస్త్రి, మచ్చు రాజేష్, వడ్డీ చిరంజీవి, గంప ల కృష్ణ, గణేషన్ రామారావు, ఉడుముల బుజ్జి, కరప ఏసు, అడ్డాల నాగరాజు, పెద సింగు చిరంజీవితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జనసైనికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలిచినందుకే రాజకీయ కక్ష సాధింపులు చట్టం, న్యాయంపై మాకు పూర్తి నమ్మకం ఉంది



కృత్తివెన్ను జెడ్పీటీసీ మైల రత్నకుమారి స్పష్టీకరణ

చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరైన వైఎస్సార్‌సీపీ నేతలు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

బాధితులకు అండగా నిలబడి వారి తరఫున గొంతు విప్పినందుకే కూటమి ప్రభుత్వం తమపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించి వేధిస్తోందని వైఎస్సా ర్ సీపీ నాయకురాలు, కృత్తివెన్ను జెడ్పీటీసీ మైల రత్నకుమారి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బంటు మిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆస్పత్రిలో ట్రీట్మెంట్ పొందుతున్న తిరుమలశెట్టి కనకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసినందుకే తమపై పాత కేసును తిరగదోడి విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరైన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.ఘటన నేపథ్యం & ఆరోపణలు:పోలీసుల వేధింపుల తట్టుకోలేకే తన భర్త పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడని చాలా క్రిటికల్ పరిస్థితిలో ఉన్నాడని , తమ కుటుంబానికి ఆసరాగా నిలిచి న్యాయం చేయా లని కనకరాజు భార్య అభ్యర్థించడంతో ఓ బాధ్యతాయుతమైన మహిళగా, నాయకురాలిగా స్పం దించి మద్దతుగా నిలిచానని ఆమె వివరించారు. బాధితుల మద్దతుగా ప్రెస్ మీట్ పెట్టి మా ట్లాడటమే తాము చేసిన తప్పా అని ప్రశ్నించారు.

2025లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమపై కావాలని అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ వారెంట్ జారీ చేశారని వాపోయారు. కేవలం సాక్షిగా ఉన్న తమను ఈ కేసులో నిందితులుగా మారుస్తూ, ఏమాత్రం సంబంధం లేని తమ భర్త, తన కుమారుడి పేర్లను కూడా ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యాయస్థానం 'నో అరెస్ట్' ఉత్తర్వు లు: పోలీసుల అక్రమ కేసులపై తాము హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం తమకు అనుకూ లంగా 'నో అరెస్ట్' ఆదేశాలు ఇచ్చిందని రత్నకుమారి తెలిపారు. కోర్టు ఆదేశాలకు లోబడి 41A నోటీసులకు సంతకం చేసి, పోలీసులు ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరవుతూ పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఏడాది గడిచాక, ఇప్పుడు ఉన్నపళంగా అసలు కేసులో ప్రధానంగా ఉన్న వారిని వదిలేసి, సాక్షిగా ఉన్న తమను మాత్రమే మళ్లీ స్టేషన్‌కు పిలిపించడం వెనుక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు.ముఖ్యమైన పాయింట్లు:

చట్టంపై పూర్తి నమ్మకం: చట్టం, న్యాయ వ్యవస్థపై తమకు అత్యున్నత గౌరవం ఉందని, ఎలాంటి అక్రమ కేసులనైనా చట్టప్రకారమే ఎదుర్కొని గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.జగనన్న నేర్పిన పోరాట స్ఫూర్తి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేర్పిన పోరాట స్ఫూర్తితోనే తాము ముందుకు సాగుతున్నామని, ఇటువంటి బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడి వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కార్యకర్తల మద్దతు – వైఎస్సార్‌సీపీ బలోపేతం: ఈ కష్టకాలంలో తన వెంట నిలిచిన కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకటరామయ్య నాని,పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాముకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులకు అండగా నిలబడటంతో పాటు వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని రత్నకుమారి స్పష్టం చేశారు.



## ఎమ్మెల్సీ వర్ల రామయ్యకు ఏపీ జర్నలిస్టు ఫోరం ప్రతినిధుల శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కుడు వర్ల రామయ్యను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు శనివారం విద్యాదరపురంలోని అయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షుడు అన్నవరపు బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి యేమినేని వెంకటరమణ, యాత్రలోకం ట్రావెల్ మ్యాగజైన్ సంపాదకుడు తాళ్లూరి అనిల్ కుమార్ తదితరులు వర్ల రామయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వర్ల రామ య్యకు శాసన మండలి సభ్యుడిగా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలపై ఆయన తన అనుభవంతో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు ఫోరం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు, మీడియా రంగానికి సంబంధించిన అంశాలపై తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయానికి మధ్యవర్తిత్వం

- వివాదాలకు సామరస్య పూర్వక పరిష్కారం
- ఈ విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలబెడదాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

వివాదాలకు సత్వర, సామరస్యపూర్వక పరిష్కారం చూపడంలో మధ్యవర్తిత్వం కీలకపాత్ర పోషిస్తుందని.. మీడియేషన్‌తో పాటు న్యాయ సేవల విషయంలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెట్టడంలో సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మీడియేషన్‌పై మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కోర్టుల వెలుపల వివాదాల పరిష్కారానికి వీలుక ల్పించే, ఇరుపక్షాల సమ్మతితో సమస్యను పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం ఉపయోగపడు తుంద న్నారు. వివాదాల కంటే చర్చలతో పరిష్కా రానికి ప్రాధాన్యమిచ్చే ఓ మంచి సాధనం మధ్య వర్తిత్వమని, ముఖ్యంగా కుటుంబ సంబంధాలు దెబ్బతినకుండా, ఇరుపక్షాల అభిప్రాయాలను విని పరస్పర అంగీకారంతో పరిష్కారం చూపేందుకు ఇది ప్రయోజనకారి అని పేర్కొన్నారు. ఈ మధ్యవర్తిత్వంలో జిల్లాను ఆదర్శంగా నిలబెట్టేందుకు కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. ఇందులో భాగంగా వచ్చే వారంలో వివిధ శాఖల అధికారులతో పాటు మీడియేటర్లతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి వరకు మీడియేషన్ సేవలను చేర్చే విషయంపైనా సమావేశంలో చర్చించారు. కొన్ని కేసుల విషయంలో సైకాలజిస్టుల సేవలు కూడా అవసరమనే విషయం సమావేశంలో చర్చకు వచ్చింది. సమావేశంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, మధ్యవర్తులు పాల్గొన్నారు.

## సర్ నోటీసులకు కంగారుపడొద్దు..

- అత్యంత పారదర్శక విచారణతో పరిష్కారం
- ఓటుహక్కు పరిరక్షణ కోసమే సమగ్ర ప్రక్రియ
- దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనలో ప్రతిఒక్కరూ భాగస్వాములుకండి
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా జారీచేస్తున్న నోటీసులపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నోటీసుకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో పరిశీ లించి, విచారించి, అర్హత ఉన్న ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నోటీ సు రావడం అంటే ఓటు హక్కు తొలగించినట్లు కాదని.. నోటీసు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా తమ వద్ద ఉన్న ఆధారాలు, సంబంధిత పత్రాలను సమర్పించి తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. ఈఆర్‌వో స్థాయిలోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు.

ఓటర్ల జాబితాను దోష రహితంగా, కచ్చితత్వంతో రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రక్రియలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల ని కోరారు. ఇప్పటివరకు 1,85,718 నోటీసుల పంపిణీ జరిగిందని.. వీటిలో 32,996 మందికి విచారణ నిర్వహించడం జరిగిందన్నారు. 69,717 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 22వ తేదీతో పాటు పాటు 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ సందేహమున్నా క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు సహాయసహకారాలకు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.

కొత్తగా ఓటు నమోదుకు వీలుకల్పించే ఫారం-6తో పాటు ఫారం-7, ఫారం-8లు కూడా వారి వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని.. అర్హులైన ప్రతిఒక్కరూ కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు వై.రామయ్య (తెదేపా), పి.గోవింద (భాజపా), టి.హరికృష్ణ (ఏఏపీ), బి.మురళీకృష్ణ (ఐఎన్‌సీ), డీవీ కృష్ణ (సీపీఎం) తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతకు ప్రతి అడుగు.. ఆరోగ్యాంధ్రకు ముందడుగు

- సమష్టి భాగస్వామ్యమే స్వచ్ఛాంధ్రకు బలమైన పునాది
- ప్రతిఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి
- పరిశుభ్రమైన పరిసరాలతోనే మన ఆరోగ్యకరమైన భవిష్యత్తు
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

జిల్లాలో గ్రామగ్రామాన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా నిర్వహిస్తున్నామని.. ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నాయని, మనం స్వచ్ఛతవైపు వేసే ప్రతి అడుగు ఆరోగ్యాంధ్రకు ముందడుగు అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం జి.కొండూరులోని కమ్యూనిటీ హాల్ వద్ద జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. భారత సుప్రీంకోర్టు ఆదేశాలు-ఘన వ్యర్థాల నిర్వహణ మన బాధ్యత, మన కర్తవ్యం అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి ఆచరణలో పెట్టినప్పుడే శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. మన నుంచి, మన కుటుంబం నుంచి, మన గ్రామం నుంచి స్వచ్ఛతకు సంబంధించిన మంచి అలవాట్లు కొనసాగాలని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, వాయు కాలుష్యానికి కారణమవుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని.. మనం ఈరోజు తీసుకునే చిన్నచిన్న జాగ్రత్తలే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన, పర్యావరణహిత భవిష్యత్తును అందిస్తాయని పేర్కొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు కూడా విజయ వంతంగా నడుస్తున్నాయని.. మార్పు కోసం ఎదురు చూడకుండా.. మార్పును మన నుంచే ప్రారంభిద్దామని, మన ఇల్లు స్వచ్ఛంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.. మన గ్రామం స్వచ్ఛంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.. మన జిల్లా స్వచ్ఛంగా ఉంటే ఆరోగ్య ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛతే దైవత్వానికి ప్రతిరూపమన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా నేను.. నా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయిస్తానని.. నా తోటివారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని.. నా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషిచేస్తానంటూ కలెక్టర్ లక్ష్మీశ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్ల సేవలను గుర్తుచేసుకుంటూ వారిని సత్కరించారు. అదేవిధంగా తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను కూడా సత్కరించారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, జి.కొండూరు మండల పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, జి.కొండూరు ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, జి.కొండూరు తహసిల్దార్ డి.రిబ్కా రాణి తదితరులు పాల్గొన్నారు.

## కళాత్మకంగా స్వయం ఉపాధి..



- సృజనాత్మకతకు శిక్షణతో మహిళలకు ప్రోత్సాహం
- ఎకో క్రాఫ్ట్స్, ఫైన్ ఆర్ట్స్‌లో అవకాశాలను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

మహిళలు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను ఒడిసిపట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్వయం సహాయక సంఘాల మహిళలకు సూచించారు.శనివారం ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎకో క్రాఫ్ట్స్, ఫైన్ ఆర్ట్స్‌పై వర్క్‌షాప్ జరిగింది. నారీ వస్త్ర ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సుష్మ 70 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మహిళల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పర్యావరణహిత వస్తువుల తయారీ, కళాత్మక ఉత్పత్తుల రూపకల్పన వంటి అంశాల్లో శిక్షణ పొందడం ద్వారా ఇంటి వద్దే ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి స్వయం ఉపాధికి మార్గాలు వేసుకోవాలన్నారు. తయారు చేసిన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ కల్పించడం, మార్కెట్ అవసరాలు, ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులతో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందిస్తున్న శిక్షణ, ప్రోత్సాహకాలు, స్వయం ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## డుచెన్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం!

- సెప్టెంబర్ 7న వరల్డ్ డుచెన్ అవేర్‌నెస్ డే సందర్భంగా నిర్వహణ
- అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

డుచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ (డీఎండీ) అరుదైన జన్యుపరమైన వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 7న వరల్డ్ డుచెన్ అవేర్‌నెస్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహాయసహ కారాలు అందించాలని అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభారాణి సుంకర జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శను కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. కార్యక్రమానికి అవసరమైన సంబంధిత శాఖల సమన్వయం, సహ కారం అందిస్తామంటూ ఈ సందర్భంగా కలెక్ట ర్ లక్ష్మీశ సానుకూలంగా స్పందించారు. ఆరో గ్య ఆంధ్ర లక్ష్యంగా సమష్టి కృషితో లక్ష్యాల సాధనకు కృషిచేస్తున్నామని, ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేస్తున్నట్లు ఈ



సందర్భంగా కలెక్టర్ అన్నారు. డీఎండీ అరుదైన జన్యుపరమైన వ్యాధి కాగా, సకాలంలో వ్యాధి నిర్ధారణ, జన్యు పరీక్షలు, వైద్య చికిత్స, పునరావాసం, సామాజిక సహాయ సేవలపై తల్లిదండ్రులు, సంరక్షకులు, ప్రజలు, వైద్య నిపుణుల్లో అవగాహన కల్పిం చడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని శోభారాణి సుంకర ఈ సందర్భంగా తెలిపారు. యాక్సెస్ ఛేంజెస్ లైవ్స్ అనే 2026 సంవత్సరపు థీమ్‌కు అనుగుణంగా డీఎండీతో పాటు పాటు ఇతర అరుదైన వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు, కుటుం బాలకు సకాలంలో వైద్యం, పునరా వాసం, విద్య, సామాజిక సహాయ సేవలు అందు బాటులోకి రావాల్సిన అవసరాన్ని కార్యక్రమం ద్వారా చాటిచెప్పనున్నట్లు పేర్కొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.